# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 23, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు







## బాగుపడ్డది ఎవరు..?

# బలైయ్యేదేవరో..?

### ప్రభుత్వాన్ని కుదిపేసిన నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం

- నోరు విప్పని కీలక సూత్రధారి.. గుట్టువీడని అక్రమాలకు గుట్టు
- బలి పశువులుగా మారిన చిన్న స్థాయి సిబ్బంది?
- దర్యాప్తును వేగవంతం చేస్తున్న పోరానిక్స్
- ఆడిట్‌లోతైన ఆడిటింగ్ కు సీడాక్‌కు బాధ్యతలు
- కొల్లగొట్టిన డాటాను పట్టేస్తున్న కోడ్ ఆడిటింగ్
- కీలక మలుపులు తిరుగుతున్న నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం

2 లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: ప్రభుత్వ శాఖను కుదిపేసిన నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణం రోజురోజుకు కీలక మలుపులు తిరుగుతోంది. ఈ అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారి ఎవరు? ఎవరు లాభపడ్డారు? ఎవరు బలయ్యారు? అనే ప్రశ్నలు అధికార వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఇప్పటి వరకు బయటపడిన వివరాలు ఈ వ్యవహారం లోతు ఎంత తీవ్రమో సూచిస్తున్నాయి. ఈ కుంభకోణంలో సంబంధం ఉన్న అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేసినప్పటికీ, వారి సస్పెన్షన్‌పై తుది నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా కీలక పాత్ర పోషించినట్లు అనుమానిస్తున్న వ్యక్తి ఇప్పటికీ నోరు విప్పకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

## అంతు చిక్కని ఓటర్ల నాడి

2లో

- చావో రేవో అన్నట్లు పోరాటం
- మున్సిపల్ ఎన్నికల్లో అంచనాలకు మించి ధన ప్రవాహం
- మిగిలిన అప్పుల భారం .. ఎలా తీర్చాలని ఆందోళన
- గెలుపు కోసం ఆస్తులు తాకట్టు,వడ్డీకి అప్పులు
- గెలిచినా గెలవలేని స్థితి.. ఓడినవారిలో ఆర్థిక సంక్షోభం

## బుద్ధ వనం సందర్శించిన సౌత్ కొరియా ప్రతినిధులు

2లో



# ప్రగతికి ప్రణాళిక

- ఆదాయ వనరులపై ఫోకస్
- మున్సిపాలిటీలకు 14 రకాలుగా సమకూరనున్న నిధులు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్
- అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న పాలకవర్గాలు

2 లో

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : మున్సిపాలిటీ ఎన్నికలు ముగియడంతో ఈ నెల 16న కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. కొంతకాలం ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న మున్సిపాలిటీలు అభివృద్ధిలో వెనకబడ్డాయి. సమస్యలు పరిష్కారం కాక మున్సిపాలిటీల పరిధిలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొత్త పాలకవర్గాలు ఏర్పడడంతో నిధుల సమీకరణ పై ఫోకస్ పెట్టాయి. వివిధ ఆర్థిక నిధులతో పట్టణ ప్రగతికి ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. ప్రణాళిక ప్రకారం నిధులు సమకూర్చుకొని మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు.







# పట్టణ ప్రగతికి ప్రణాళిక

**ఆదాయ వనరులపై ఫోకస్**

**మున్సిపాలిటీలకు 14 రకాలుగా సమకూరనున్న నిధులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న పాలకవర్గాలు**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మున్సిపాలిటీ ఎన్నికలు ముగియడంతో ఈ నెల 16న కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. కొంతకాలం ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న మున్సిపాలిటీలు అభివృద్ధిలో వెనకబడ్డాయి. సమస్యలు పరిష్కారం కాక మున్సిపాలిటీల పరిధిలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొత్త పాలకవర్గాలు ఏర్పడడంతో నిధుల సమీకరణ పై ఫోకస్ పెట్టాయి. వివిధ ఆర్థిక నిధులతో పట్టణ ప్రగతికి ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. ప్రణాళిక ప్రకారం నిధులు సమకూర్చుకొని మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలు నల్లగొండ కార్పొరేషన్ ఉన్నాయి. పట్టణాలను సుందరీకరణ చేసే దిశగా కొత్త పాలకవర్గాలు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. మున్సిపాలిటీలకు 14 రకాలుగా నిధులు సమకూరుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులే కాకుండా ఇతర మార్గాల్లో ఆదాయ వనరులు సమకూర్చు కోవచ్చు. వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. మున్సిపాలిటీల పరిధిలో భవనాల నిర్మాణానికి అనుమతులు ఇస్తే అద్దెల రూపంలో ఆదాయం లభిస్తుంది. దుకాణ సముదాయాలు, సంతలు, మాంసం దుకాణాల ద్వారా ఆదాయము అద్దెల రూపంలో వస్తుంది. ఆస్తి పన్ను పై కూడా ఆదాయం వస్తుంది. ఖాళీ స్థలాలపై ఆస్తి పన్ను మున్సిపాలిటీలు విధిస్తాయి. అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘించిన స్థలాలను ఆక్రమణలకు పాల్పడిన వారికి జరిమానాలు విధిస్తారు. స్టాంపు డ్యూటీ ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలో చేసే సర్చార్జి. వినోద కార్యక్రమాల ద్వారా సమకూరే పన్ను లోను ఆదాయం వస్తుంది. దుకాణాలకు లైసెన్సులు ఇచ్చినప్పుడు హోటల్స్, సినిమా థియేటర్స్ లకు



అనుమతి ఇచ్చినప్పుడు యజమానుల నుండి కొంత మొత్తం వసూలు చేస్తారు. ఈ ఆదాయం కూడా మున్సిపాలిటీలకు చెందుతుంది. ప్రకటనల రూపంలో కూడా ఆదాయం వస్తుంది. హోర్డింగులు సైన్ బోర్డులు ఏర్పాటు చేసిన క్రమంలో వాటి నుంచి ప్రకటన పన్నులు వసూలు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతి సంవత్సరము స్టేట్ ఫైనాన్స్ నిధులను విడుదల చేస్తుంది. సక్రమంగా విడుదల చేస్తే మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ పేరుతో నిధులను విడుదల చేస్తుంటారు. కౌన్సిల్ తీర్మానం మేరకు పారిశుద్ధ్యము వివిధ రకాల పరికరాల కొనుగోలుకు వెచ్చిస్తారు. అడిషనల్ స్టేట్ ఫైనాన్స్ పథకం కింద మంజూరయ్యే నిధులతో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టి ఉప ప్రణాళిక కింద నిధులు మంజూరు చేయడంతో ఆ వర్గాలకు చెందిన వార్డులలో నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపడతారు. ఎస్సీ ఎస్టీ వార్డులలో సిమెంట్ రోడ్లు మురుగు కాలువలు తదితర అభివృద్ధి పనులు చేస్తారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము సంవత్సరంలో రెండు విడతలు మున్సిపాలిటీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తుంది. ఏప్రిల్ మొదటి వారంలో డిసెంబర్ నెలాఖరులో నేరుగా మున్సిపాలిటీల ఖాతాలో జమ చేస్తారు. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపడతారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళిక ప్రణాళికేతర కార్యక్రమాలను అమలు చేస్తారు. స్వచ్ఛభారత్ మన పట్టణం ప్రణాళిక తదితర కార్యక్రమాలు అమలు చేస్తారు. మున్సిపాలిటీలో చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిలర్లు ఎంతో ఉత్సాహంగా కొన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించడంతో వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్నలను పొందాలని ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదాయ వనరులను సమకూర్చుకొని అభివృద్ధిపై ఫోకస్ పెడుతున్నారు.

## బాగుపడ్డది ఎవరు..? బలైయ్యేదేవరో..?

మొదటిపేజీ తరువాయి

అతని మోనం వెనుక మరింత పెద్ద నెట్వర్క్ ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌ను వేగవంతం చేసింది. అక్రమంగా సృష్టించిన డాక్యుమెంట్లు, మార్పులు చేసిన రికార్డులు, డిజిటల్ డేటాను పూర్తిగా విశ్లేషించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. సాంకేతికంగా లోతైన పరిశీలన కోసం సీడాక్ నిపుణులకు బాధ్యతలు అప్పగించారు. కోడ్ ఆడిటింగ్ ద్వారా డేటాలో చేసిన మార్పులను గుర్తించి అసలు నిందితులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రాథమిక విచారణలో కొంతమంది అధికారులు, సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

అయితే అసలు సూత్రధారి ఇంకా బయట పడకపోవడంతో దర్యాప్తు కీలక దశలోకి ప్రవేశించింది. ఈ అక్రమాల ద్వారా భారీగా లాభాలు పొందిన వారిని గుర్తించేందుకు ఆర్థిక లావాదేవీలను కూడా పరిశీలిస్తున్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత సంబంధిత శాఖలో భయం, అనిశ్చితి నెలకొంది. నిజంగా బాధ్యులెవరు? ఎవరిని రక్షిస్తున్నారు? అనే ప్రశ్నలు అధికార వర్గాల్లోనే వినిపిస్తున్నాయి. దర్యాప్తు పూర్తయితే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు సేకరిస్తున్న ఆధారాలు కీలక మలుపు తిప్పే అవకాశముందని, త్వరలోనే అసలు నిందితులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

### లోపలివారే లింకా?...

ప్రాథమిక దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, అధికారిక యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు ఉపయోగించి డేటాలో మార్పులు చేసినట్లు గుర్తించారు. ఇది శాఖలో పనిచేసే వ్యక్తుల ప్రమేయం లేకుండా సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు. సర్వర్ లాగ్‌లు, యాక్సెస్ హిస్టరీ ఆధారంగా అనుమానితుల జాబితాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కొన్ని కీలక డాక్యుమెంట్లలో టైమ్ స్టాంప్‌లు, రికార్డు వివరాలు మార్పు చేసినట్లు ఫోరెన్సిక్ బృందం గుర్తించినట్లు తెలుస్తుంది. అసలు ఫైళ్లను తొలగించి, కొత్తగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్లు కూడా ఆధారాలు బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### చిన్నస్థాయి సిబ్బంది బలిపశువులా?...

ఈ వ్యవహారంలో ఇప్పటికే కొంతమంది చిన్నస్థాయి సిబ్బంది విధుల నుంచితొలగింపుకు గురయ్యారు .అయితే, అసలు నిర్ణయాలు తీసుకున్న ఉన్నతస్థాయి వ్యక్తులపై చర్యలు తీసుకుంటారా? లేక చిన్నస్థాయి ఉద్యోగులపైనే చర్యలు పరిమితం అవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా ఎంతో కీలకమైన సర్వర్ ను ఎడిటింగ్ చేసి కోట్ల రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన నకిలీ డాక్యుమెంట్ల కుంభకోణంలో కీలక సూత్రధారైన యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆన్లైన్ సేవ కేంద్రం నిర్వహించిన బసవరాజు నోరు విప్పితే తప్ప అసలు గుట్టు బయటపడే అవకాశాలు కనిపించడం లేదని పలువురు మేధావులుఅభిప్రాయపడుతున్నారు. నెలరోజులు గడిచిపోతున్న నకిలీ డాక్యుమెంట్ల సృష్టికర్తలో ఎవరి ప్రమేయం ఉందో నేటికీ బహిర్గతం కాకపోవడంతో అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో 15 మంది జైలుకు వెళ్లారు.

### వేగవంతమైన ఫోరెన్సిక్, కోడ్ ఆడిటింగ్...

ఈ కుంభకోణంపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌ను వేగవంతం చేసింది. డిజిటల్ ఆధారాలను పూర్తిగా పరిశీలించి, ఎవరు డేటాను మార్చారో గుర్తించేందుకు ప్రత్యేక సాంకేతిక బృందాలు పనిచేస్తున్నాయి. లోతైన సాంకేతిక పరిశీలన కోసం సీడాక్ నిపుణులకు బాధ్యతలు అప్పగించారు. కోడ్ ఆడిటింగ్ ద్వారా డేటా మార్పులు జరిగిన సమయం, విధానం, బాధ్యులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. డిలీట్ చేసిన డేటాను తిరిగి రికవర్ చేసి అసలు రికార్డులతో పోల్చుతున్నట్లు తెలుస్తుంది.

### ఆర్థిక లాభాల కోణంలోనూ విచారణ...

ఈ నకిలీ డాక్యుమెంట్ల ద్వారా కొంతమంది అక్రమంగా ప్రయోజనాలు పొందినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. లబ్ధిదారుల వివరాలు, ఆర్థిక లావాదేవీలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. అక్రమంగా పొందిన ప్రయోజనాలను రద్దు చేసే అవకాశం ఉందని సమాచారం.

### నివేదికతో అసలు నిందితులు బయటపడే అవకాశాలు...

ఫోరెన్సిక్, కోడ్ ఆడిటింగ్ నివేదికలు వచ్చిన తర్వాత ఈ కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. అసలు సూత్రధారి, అతనికి సహకరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశముంది. ప్రస్తుతం ఈ కుంభకోణంపై ఒక్కటే ప్రశ్న వినిపిస్తోంది, ఈ డిజిటల్ దందాలో నిజంగా బాగుపడ్డది ఎవరు? చివరకు బలయ్యేది ఎవరు? అనేది ప్రస్తుతం మిస్టరీగా మారింది.

# అంతు చిక్కని ఓటర్ల నాడి

**చావో రేవో అన్నట్లు పోరాటం**

**మున్సిపల్ ఎన్నికల్లో అంచనాలకు మించి ధన ప్రవాహం**

**మిగిల్చిన అప్పుల భారం**

**చేసిన అప్పులు ఎలా తీర్చాలని ఆందోళన**

**గెలుపు కోసం ఆస్తులు తాకట్టు,వడ్డీకి అప్పులు**

**గెలిచినా గెలవలేని స్థితి.. ఓడినవారిలో ఆర్థిక సంక్షోభం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికలు రాజకీయంగా కాకుండా ఆర్థికంగా కూడా తీవ్ర ప్రభావం చూపినట్లు స్పష్టమవుతోంది. గెలుపే లక్ష్యంగా పోటీలో దిగిన పలువురు అభ్యర్థులు భారీగా ఖర్చులు చేయడంతో ఇప్పుడు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్ల నాడిని అంచనా వేయలేక చివరి వరకు ఉత్కంఠ నెలకొనడంతో ‘చావో రేవో అన్నట్లు ఖర్చులకు వెనుకాడలేదు.ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి వార్డులో డబ్బు ప్రభావం స్పష్టంగా కనిపించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రచార వాహనాలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, కార్యకర్తల నిర్వహణ, ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ఇలా ప్రతి దశలో లక్షల రూపాయలు వెచ్చించినట్లు సమాచారం. అధికారిక ఖర్చు పరిమితులు ఉన్నప్పటికీ వాస్తవ ఖర్చులు వాటిని మించిపోయినట్లు అంచనాలు వినిపిస్తున్నాయి.

### ఆస్తులు తాకట్టు, ప్రైవేట్ అప్పులు..

ఎన్నికల ఖర్చుల కోసం పలువురు అభ్యర్థులు తమ భూములు, ఇళ్ల తాకట్టు పెట్టినట్లు తెలుస్తోంది. కొందరు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోగా, మరికొందరు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, వడ్డీ వ్యాపారులు, స్థానిక వ్యాపారవేత్తల వద్ద నుంచి భారీ మొత్తాలు అప్పుగా తెచ్చుకున్నారు. నెలకు అధిక వడ్డీతో తీసుకున్న అప్పులు ఇప్పుడు వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి.

### గెలిచిన వారిపై రికవర్తీ ఒత్తిడి...

విజయం సాధించిన అభ్యర్థులు పదవులు చేపట్టినా ఆర్థికంగా ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. పదవి వచ్చింది కాబట్టి అప్పులు తీర్చాలి అంటూ అప్పు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నట్లు సమాచారం. అభివృద్ధి పనులు చేయాల్సిన బాధ్యతతో పాటు అప్పుల భారాన్ని మోసే పరిస్థితి నెలకొంది. ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. పెట్టుబడి మొత్తం వృథా కావడం, రాజకీయంగా వెనుకబడటం, అప్పులు తీర్చలేని పరిస్థితిఇవి వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. కొందరు ఆస్తులను విక్రయించే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో పెరుగుతున్న డబ్బు ప్రభావం ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాల్‌గా మారుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సామాన్య నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి వెనుకాడే పరిస్థితి ఏర్పడుతోందని, ఖర్చుల నియంత్రణపై కఠిన చర్యలు అవసరమని సూచిస్తున్నారు. మొత్తానికి, మున్సిపల్ ఎన్నికలు ముగిసినా అభ్యర్థులకు అసలు పరీక్ష ఇప్పుడే ప్రారంభమైంది. గెలుపు ఆనందం కంటే అప్పుల భారం పెద్ద సవాల్‌గా మారింది. ప్రజాస్వామ్య పండుగ చివరికి ఆర్థిక భారంగా మారిన ఈ పరిణామాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి.

# బుద్ధ వనం సందర్శించిన సౌత్ కొరియా ప్రతినిధులు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఫిబ్రవరి, 22:**

అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనాన్ని ఆదివారము నాడు సౌత్ కొరియా బుద్ధిష్ట్ స్టడీస్ నేషనల్ యూనివర్సిటీ కి సంబంధించిన ప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న వీరు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సూచన మేరకు ఆదివారం బుద్ధవనాన్ని సందర్శించారు. సౌత్ కొరియా నేషనల్ యూనివర్సిటీ కి చెందిన విద్యా సాంస్కృతిక ప్రతినిధుల బృందం కాంగ్ సుంగ్ యోంగ్,చోయ్ సేంగహో, మిన్ క్యేయోంగ్ వూ, కవన్ జిన్ వోక్, శేషు, చిరాగ్ జలది తదితరుల బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప స్తూపవనాలను సందర్శించారు. స్థూప వనములో నిర్మించినటువంటి సౌత్ కొరియా మహాస్తూపాన్ని సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు. మహస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర,బుద్ధవనం ఆర్ట్స్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావులు వీరిచే బుద్ధ జ్యోతులను వెలిగించి అనంతరం బుద్ధవనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు. బుద్ధ వనములో చేపట్టబోయే నూతన నిర్మాణాల గురించి వారికి తెలియజేశారు. వీరితోపాటు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.





## PUBLIC CAUTION NOTICE

Notice is hereby given to the general public that my clients Smt. Cheera Anusha & Smt. Batkiri Samatha, are the Petitioners/Appellants in A.S.No.10 of 2026 on the file of the Hon'ble High Court for the State of Telangana at Hyderabad, arising out of O.S.No.124 of 2019 on the file of the Court of the I Addl. District Judge, Bhuvanagiri, Yadadri-Bhuvanagiri District, filed against Gorige Pentaiah & 44 others.

The Hon'ble High Court by its Interim Order dated 09-01-2026 in I.A.No.1 of 2026, has been pleased to direct the Respondents not to alienate, encumber, transfer or alter the physical features of the suit schedule properties mentioned hereunder, pending further orders in the above appeal.

**Suit 'A' Schedule property:** All that the Residential House bearing No.8-117/2, admeasuring 340 sq.yards, situated at Yadagirigutta Town and Mandal, Yadadri-Bhongir District., and bounded by: EAST : Neighbour's House; WEST : Mutton Market. NORTH : Road, SOUTH : Neighbour's house.

**Suit 'B' Schedule property:** All that the Agricultural land bearing Sy.No.250/A, admeasuring Ac.0-10 gts., Sy.No.253/E, admeasuring Ac.02-10 gts., Sy.No.253/EE, admeasuring Ac.03-00 gts., Sy.No.253/ RUU, admeasuring Ac.01-04 gts., total admeasuring Ac.06-24 gts., dry land, situated at Wangapally Revenue Village, Yadagirigutta Mandal, Yadadri-Bhongir District and bounded by: EAST : Phanadi, WEST : Yadagiripally Shivaru, NORTH : Land of V.Prabhakar, SOUTH : Land of V.Mallesham.

**Suit 'C' Schedule property:** All that the Agricultural land bearing Sy.No.250/LU, 253/D, 322 total admeasuring Ac.16-11 gts., Sy.No.253/B, 252/E, 253/D, 253/C, admeasuring Ac.07-03 gts., total admeasuring Ac.23-14 gts., dry land, situated at Cheemalakonduru Revenue Village, Bhongiri Mandal, Yadadri-Bhongir District and bounded by: EAST : Land of Rachamalla Ramulamma, WEST : Voora Cheruvu, NORTH : Land of Racha Anjaiah, SOUTH : Voora Cheruvu.

**Suit 'D' Schedule property:** All that the Agricultural land bearing Sy.No.322/4/Pa2, admeasuring Ac.16-11 gts., Sy.No.322/4/Pa2/3, admeasuring Ac.16-11 gts., total admeasuring Ac.32-22 gts,. Dry land, situated at Challuru Revenue Village, Yadagirigutta Mandal, Yadadri-Bhongir District and bounded by: EAST : Land of K.Shyamsunder, WEST : Govt. Land, NORTH : Land of D.Laxmaiah & others SOUTH : Neighbours' Agriculture.

**Suit 'E' Schedule Property :** All that the Agricultural land bearing Sy.No.150/D, admeasuring Ac.0-20 gts., dry land, situated at Edulabad Revenue Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Neighbour's Land, WEST : Neighbour's Land, NORTH : Neighbour's Land, SOUTH: Neighbour's Land.

**Suit 'F' Schedule Property:** All that the Agricultural land bearing Sy.No.412, admeasuring Ac.01-29 gts., dry land, situated at Taramathipet Revenue Village, Pedda Amberpet Mandal, Ranga Reddy District., and bounded by: EAST : Plots WEST : Residential Houses and Road, NORTH : Road SOUTH : Plots.

**Suit 'G' Schedule Property:** All that the Residential Plot No.29, in Sy.No.432, 435, 438, 439, 440 and 441, admeasuring (242 + 78) 320 sq.yards, situated at Taramathipet Revenue Village, Hayathnagar Mandal, Ranga Reddy Dist., and bounded by: EAST : Plot No.30, WEST : Neighbour's Land, NORTH : Neighbour's land SOUTH : 25' wide Road.

**Suit 'H' Schedule Property:** All that the Plot Nos.1285, in Sy.No.1 to 40 282 to 368, 369(P), 372, 373, 374 (P), 375 to 387, 395 to 401, 454, 455 to 459, 505(P), 510 to 564, admeasuring 200 sq.yards., situated at HMDA Layout Uppal Bhagayath, under GHMC Uppal Circle-2, Uppal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Plot No.1287 WEST : 40' wide Road, NORTH : Plot No.1286, SOUTH : PlotNo.1284.

**Suit 'I' Schedule Property:** All that the Plot No.9, in Sy.No.94 and 124, admeasuring 222 sq.yards, situated at Block 3, Ward 2, Shanthi Nagar, Uppal Bhagayath Village, Under GHMC Uppal Circle-2, Uppal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Plot No.8 WEST : Neighbour's land, NORTH : 30' wide Road, SOUTH : Plot No.19.

**Suit 'J' Schedule Property:** All that the House bearing No.2-7-4, in Sy.No.89, admeasuring 506 sq.yards., and House No.2-7-4/2, in Sy.No.89, consisting of finished Ground Floor, First Floor and Third Floor, and unfinished Second Floor, admeasuring 320 sq.yards., thus total admeasuring 826 sq.yards., situated at Bharath Nagar, Uppal Old Village, Uppal Mandal, Now under GHMC Uppal Circle-2, Ranga Reddy District, and bounded by: EAST : 6' wide Road, WEST : 15' wide Road. NORTH : 6' wide Road, SOUTH : House of G.Bakkaiah.

**Suit 'K' Schedule Property:** All that the House bearing No.1-33/5 (Old), 2-1-33/5 (New), constructed on Plot No.115, in Sy.No.590/AA, admeasuring 299 sq.yards., with built up area 1647 SFT RCC Road, situated at Saraswathi Colony, Uppal Kalan Village, Uppal Mandal, under GHMC Uppal Circle, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : 20' wide Road, WEST : Plot No.114, NORTH : House No.1-31/4, on Plot No.112 SOUTH : Plot No.116.

**Suit 'L' Schedule Property:** All that the Agricultural land bearing Sy.No.15, admeasuring Ac.00-09 gts., Sy.No.16 admeasuring Ac.00-06 gts., Sy.No.17/AA admeasuring Ac.00-11 gts., Sy.No.18/AA admeasuring Ac.00-14 gts., Sy.No.19/AA admeasuring Ac.00-05 gts., Sy.No.20/AA admeasuring Ac.00-14 gts., Sy.No.23 admeasuring Ac.00-04 gts., Sy.No.24 admeasuring Ac.00-24 gts., total admeasuring Ac.01-37 gts., situated at Peerazadiguda Revenue Village, Medipally Mandal, Medchal-Malkajgiri Dist,. And bounded by: EAST : Neighbour's Land, WEST : Neighbour's Land, NORTH : Neighbour's Land, SOUTH : Neighbour's Land.

**Suit 'M' Schedule Property:** All that the House property bearing No.9-14/2/3, in Sy.No.50/C, admeasuring 601 sq.yards., having with plinth area 1000 sft., with RCC Shed, situated at Peerzadiguda Village and Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Owner's Land, WEST : Land of G.Kistaiah, NORTH : Hyderabad to Warangal Road, SOUTH : 15' wide Common.

**Suit 'N' Schedule Property:** All that the Plot No.10 and part in Plot No.2 North Part in Sy.No.55/C and 56 admeasuring 275.25 sq.yards., situated at Peerzadiguda Village and Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Plot No.40 WEST : 30' wide Road, NORTH : Plot No.11 SOUTH : Part in Plot No.2 North part.

**Suit 'O' Schedule Property:** All that the Plot No.9 in Sy.No.94 and 124 admeasuring 222 sq.yards., situated at Block 3, Ward 2, Shanthi Nagar, Uppal Bhagayath Village, under GHMC Uppal Circle-2, Uppal Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Plot No.8 WEST : Neighbour's Land, NORTH : 30' wide Road, SOUTH : Plot No.10.

**Suit 'P' Schedule Property:** All that the Plot No.10 and part in Plot No.2 North Part in Sy.No.55C and 56 admeasuring 222 sq.yards., situated Block 3, Ward 2, Shanthi Nagar, Uppal Bhagayath Village Under GHMC Uppal Circle 2, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Plot No.8 WEST : Neighbour's land, NORTH : 30' wide Road, SOUTH : Plot No.10.

**Suit 'Q' Schedule Property:** All that the Plot No.26 admeasuring 196 sq.yards., and Plot No.27/Part, admeasuring 66 sq.yards., total admeasuring 262 sq.yards, in Sy.No.89 part and 90 part, situated at Peerzadiguda village, Medipally Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : 35' wide Road, WEST : 25' wide Road, NORTH : Plot No.25 and 27 Part, SOUTH : Plot No.192.

**Suit 'R' Schedule Property:** All that the land in Sy.No.221/AA admeasuring Ac.01-00 gts., Sy.No.223/AA admeasuring Ac.00-28 gts., Sy.No.243/AA, admeasuring Ac.02-08 gts., Sy.No.249/AA admeasuring Ac.00-05 gts., Sy.No.333/AA admeasuring Ac.00-03 gts., total admeasuring Ac.04-04 gts., situated at Uppal Bhagayath, Uppal Medipally Mandal, Medchal-Malkajgiri Dist., and bounded by: EAST : Neighbour's Land, WEST : Neighbour's Land, NORTH : Neighbour's Land, SOUTH : Neighbour's Land.

**Suit 'S' Schedule Property:** All that the land in Sy.No.89 Part admeasuring Ac.00-19 ½ gts., Sy.No.90 Part admeasuring Ac.00-09½ gts., total admeasuring Ac.00-29 gts., situated at Peerzadiguda Village, Medipally Mandal, Medchal-Malkajgiri Dist,. and bounded by: EAST : Neighbour's Land, WEST : Neighbour's Land, NORTH : Neighbour's Land, SOUTH : Neighbour's Land.

**Suit 'T' Schedule Property:** All that the land in Sy.No.9 admeasuring Ac.02-20 gts., and Sy.No.182 admeasuring Ac.01-30 gts., total admeasuring Ac.04-10 gts., Sy.No.188/AA, 187/AA and 188/AA, total admeasuring Ac.01-27 gts., grand total admeasuring Ac.05-37 gts., situated at Peerazadiguda Village, Medipally Mandal, Medchal-Malkajgir Dist, and bounded by: **Boundaries for Sy.No.9:** EAST : Neighbour's Land WEST : Nala, NORTH : Road, SOUTH : Neighbour's Land. **Boundaries for Sy.No.182:** EAST : Neighbour's Land WEST : Neighbour's Land. NORTH : Land in Sy.No.188 and 187 SOUTH : Musi. **Boundaries for Sy.No.186, 187 and 188:** EAST : Neighbour's Land WEST : Neighbour's Land. NORTH : Land in Sy.No.189 SOUTH : Musi.

In view of the aforesaid subsisting judicial restraint, the general public, prospective purchasers, developers, financiers, lending institutions, agreement holders, and all other concerned persons are hereby cautioned not to enter into any transaction of whatsoever nature, power of attorney, or any other mode of transfer or creation of third-party interest, in respect of the suit schedule properties.

Any person dealing with the said properties in violation of the above interim order shall do so entirely at their own risk, cost and consequences, and such transactions if any, shall neither bind the Petitioners/Appellants nor confer any right, title or interest whatsoever.

This notice is issued in the interest of general public and to prevent fraudulent or unlawful transactions during the pendency of the appeal.

**Sri J.P.Srikanth**
**Advocate**
H.No.1-8-702/88/B, Padma Colony, Shankar Mutt,
Hyderabad-500044. **Cell: 9849119345**

# జాతీయ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న లకావత్ ధన్వంతి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ వికారాబాద్‌లో జాతీయస్థాయిలో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల ప్రత్యేకశిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పదిరోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ప్రజాసమస్యలు, పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈసందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీ స్థానాలను గెలుచుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ ను అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షులు జిల్లాల్లో పార్టీకి ప్రధాన ఆధారంగా ఉండాలని, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్ష పదవి హోదా కాదని, అది ఒక బాధ్యత అని పేర్కొంటూ, కష్టపడి పనిచేసే నాయకత్వానికే భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ ద్వారా గత పోరాటాల నుంచి స్ఫూర్తి పొందుతూ, భవిష్యత్తులో ప్రజల మధ్య మరింత బలంగా పనిచేయడానికి నాయకత్వాన్ని సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఒకేవార్డుకు చెందిన ముగ్గురు యువకులు కౌన్సిలర్లుగా ఎన్నిక..!

**జనగామ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని 1వ వార్డులో ఆదివారం ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్ల ఆత్మీయ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన సజ్జ దుర్గా ప్రసాద్, 2వ వార్డు కౌన్సిలర్ రామగళ్ల విజయ్ కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ సేవెల్లి మధుసూదన్‌కు వార్డు ప్రజల ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1వ వార్డుకు చెందిన ముగ్గురు యువకులు ప్రస్తుతం 1, 2, 26 వార్డుల నుంచి మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుపొందడం గర్వకారణం అన్నారు. వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా వార్డులతో పాటు 1వ వార్డు అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వార్డు ప్రజలందరి కోరిక మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే స్మారక పక్కా భవన నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత కన్నారపు శివశంకర్ వహించగా, కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి వెంకటరత్నం, కన్నారపు ఉపేందర్, కన్నారపు పరశురాములు, గంగారపు జితేందర్ , పిట్టల రాజేశ్, చెన్నోజు సుందరయ్య, చింతల మహేష్, కత్తి నర్సయ్య, తాళ్లపల్లి సురేష్, మోతె అయిలయ్య, కన్నారపు కృష్ణ వాసు, కొలిపాక కిరణ్, తాళ్లపల్లి ఎల్లేశ్, సజ్జ ఆంజనేయులు, గంటా నంది బాబు, ప్రదీప్, రాజేందర్, యాదగిరి, మంద పరశురాములు, శంకం సింగ్, గండి నాగరాజు, ఎల్లయ్య, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి గురుకులాల ప్రవేశపరీక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే (టీజీసెట్)-2026 ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 1గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 1779మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, అందులో 1692మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షకు 87మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షలను పాలకుర్తి (గర్ల్స్), జనగామ (బాయ్స్), జఫర్‌ఘడ్ (బాయ్స్), ఘనపూర్ (బాయ్స్) కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం, జిల్లా పరిపాలన యంత్రాంగం, పోలీస్‌శాఖ సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతి భద్రతల పరిరక్షణ, పరిపాలనా సహకారం సమర్థవంతంగా అందించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీస్‌శాఖ సంబంధిత అధికారులకు జిల్లా కన్వీనర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విజ్ఞాన వినోద విహారయాత్ర

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



చారిత్రాత్మక పట్టణమైన హైదరాబాద్‌లోని పర్యటక ప్రాంతాల్లో చార్మినార్, మక్కా మసీదు, బిర్లా ప్లాంటోరియమ్ గండిపేటలోని ఓసియన్ పార్క్‌ను కట్కూర్, వీఎస్ఆర్‌నగర్, చిన్న రామన్‌చర్ల ప్రాథమిక పాఠశాలలు విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్లటం జరిగిందన్నారు. తిరుగు ప్రయాణంలో ప్రసిద్ద స్వర్ణగిరి దేవాలయాన్ని సందర్శించి విహార యాత్రను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసంకు, విజ్ఞానం పెంచుకోవడానికి ప్రత్యక్ష అనుభవాలా ద్వారా. ఈ విహారయాత్రలు తోడ్పడుతాయని తెలిపారు. ఈ విహారయాత్రలో కట్కూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీవాస్‌రెడ్డి, వీఎస్ఆర్‌నగర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ దాస్యం, చిన్నరామన్‌చర్ల ప్రధానోపాధ్యాయులు రాములమ్మ, ఎంపిపిఎస్ కట్కూరు, వీఎస్ఆర్ నగర్‌ల ఎపిపిసి చైర్మన్ సూరరాధ, ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి, రవళి, రాజేందర్ కుమార్ పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

**తరిగొప్పుల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

ఉపాధికోసం విదేశానికి వెళ్లి కుటుంబాన్ని పోషించు కుంటున్న తరిగొప్పుల మండలపరిధిలోని మాన్‌సింగ్ తండా వాసి భూక్య శ్రీను (46)దుబాయ్ లో గురువారం అనుమానాస్పదంగా మృతిచెందగా ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న మండల నాయకులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జిల్లా నాయకత్వం ద్వారా మృతదేహాన్ని అతి తొందరగా గ్రామానికి తీసుకువచ్చే విధంగా చూస్తామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ కత్తుల కొమురయ్య, మాజీ ఎంపిటిసి భూక్య జుమ్లాల్, మాజీ సర్పంచ్‌లు ముక్కెర బుచ్చి రాజు, నంద్యా నాయక్, ఎస్టీ సెల్ నాయకుడు చందులాల్, బిచ్చా నాయక్ తదితరులు ఉన్నారు.

# రేవంత్ ప్రభుత్వం రెడ్డి ఆదిపత్యానికి కుమ్మర ఘటనే సాక్ష్యం

**తెలంగాణలో దళితులు బహుజనులపై దాడులు పెరిగిపోయాయిరాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణ కరువైంది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**



మునగాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : రేవంత్ రెడ్డి ప్రభుత్వ రెడ్డి ఆదిపత్య అహంకార పాలనకు నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనే ప్రధాన సాక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణ కరువైందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు, ఆదివారం మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం డిసెంబర్ 15న గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు ముక్కుమూడిగా మాలపల్లి దళితుల నివాసాలపై దాడి చేయగా, ఆ దాడిలో గాయపడిన బాధిత దళిత కుటుంబాలను ఆయన పరామర్శించారు, ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో నేటికీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన ప్రాంతాలలో మరియు గ్రామీణ పల్లెల్లో సైతం దళితులు గిరిజనులు , బహుజనులపై వారి నివాసాలపై గూడాలపై దాడులు జరగటం అత్యంత బాధాకరమన్నారు, రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాజ్యాంగం కల్పించిన హక్కులు హరించబడుతున్నాయని, దళిత గిరిజన బహుజనుల స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ వారి మానప్రాణాలను సైతం బలిగొనేందుకు ఆదిపత్య వర్గాలైన రెడ్ల ఇతర ఓసి కులాల పెద్దలు వెనకాడడం లేదన్నారు, వారికి వెన్నంటే ప్రభుత్వ పెద్దలు మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని తమ దళిత గిరిజన బీసీ బిడ్డల బతుకుల్ని ఆగంచేస్తూ ప్రాణాలు బలిగొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల లో కోదాడ పట్టణ కేంద్రంలో కర్ల రాజేష్ హత్య ఉదాంతం, మరియు మునగాల మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామంలో మాలపల్లి దళిత గూడెంపై జరిగిన ముక్కుమూడి దాడి సంఘటనలో పాత్రధారులు సూత్రధారులు రెడ్డి ఆదిత్య వర్గాలేని, ఈ దాడులురాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని ఆయన అన్నారు, ఇంత జరుగుతున్న ఉత్తంకుమార్ రెడ్డి దంపతులు నేటికీ నోరు మెదపకుండా దళితుల్ని పరామర్శించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం రెడ్డి ఆదిపత్య వర్గాలను కాపాడుకుంటూ వారి తప్పుని కప్పిపుచ్చుకోవడమేనని ఆయన అన్నారు, నాడు శాసనసభ ఎన్నికల్లో దళితుల గిరిజ నబహుజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, నేడు వారి జీవితాలని దుర్భరం చేసేందుకు పాలక పక్షం ప్రయత్నిస్తుందని ఈ విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని రానున్న కాలంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగ హక్కుల్ని హరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు, నారాయణగూడ దళిత గూడెం పై దాడి చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని పార్టీలకు అతీతంగా స్థానిక మంత్రి ఉత్తంమ్ ఎమ్మెల్యేపద్మావతి రెడ్డి వెనకేసుకొచ్చి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయిన వారిని జైలుకు వెళ్లకుండా స్టేషన్ బెయిల్ ఇప్పించి తప్పు చేసిన వారికి తమ మద్దతు తెలిపి వారిని బాహాటంగా ప్రజాక్షేత్రంలో తిరిగేందుకు సహకరించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు ఈ నియోజకవర్గ ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు, కోదాడకు చెందిన కర్ల రాజేష్ కుటుంబానికి మరియు నారాయణ గూడెందళితులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం ఆగదని జాతీయస్థాయిలో అందర్నీ కూడగట్టి ఐక్య ఉద్యమానికి తాను సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో దళిత బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పారిశుధ్యానికి శ్రీకారం...



కోదాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: పారిశుద్ధంలో కోదాడ పట్టణాన్ని అగ్రస్థానంలో నిలుపుతామని కోదాడ నూతన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో పారిశుధ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో దోమల నివారణకు ట్రాక్టర్ ట్యాంకర్ ల ద్వారా నివారణ మందును పిచికారి చేయించామన్నారు. పట్టణ పారిశుధ్యానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పట్టణంలో పారిశుద్ధం తో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రధాన సమస్యలు డ్రైనేజీలు, సిసి రోడ్లు, విద్యుత్తు, మంచినీరు దోమల ,కుక్కల , కోతుల బెడద నివారణకు చర్యలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు పారిశుధ్యం కు సహకరించాలన్నారు. ఇండ్లలో చెత్తాచెదారం వీధుల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఎక్కడైనా సిబ్బంది గైర్హాజరైతే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజకులపై దాడికి నిరసనగా జేఏసీ ర్యాలీ



కోదాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపై జరిగిన దాడిని ఖండిస్తూ పట్టణంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తల్లి, కొడుకు, కోడలిపై దాడి చేసి రెండు నెలల పసిబిడ్డ మృతికి కారణమైన నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్ఐను వెంటనే తొలగించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ నాయకులు నాగేశ్వరరావు, ఎల్లయ్య, నాగేందర్,ఆదిలక్ష్మి,సురేష్, లింగయ్య,సతీష్, శ్రీను,శేఖర్ కృష్ణయ్య, యాదగిరి,స్వామి, భూమా శ్రీనివాస్,ఆతుకూరి భాస్కర్, కర్ల శివ,ఏర్పుల శ్రవణ్, కరుణాకర్, బిజెపి నాయకులు పారెల్లి మహేష్, కర్ల ప్రేమానంద్ పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: 198485 విద్యా సంవత్సరంలో నడిగూడెం శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనము ఆదివారం పాఠశాలలో జరిగింది. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువుల చక్కటి విద్యా బోధనకు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు అన్నారు. గురువుల గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులు, గురువుల సహకారంతో జీవితంలో రాణించామని అన్నారు. శ్రీ కొల్లు పాపయ్య చౌదరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జేవిడిఎస్ ప్రసాద్, గౌస్, శ్రీనివాస్ రెడ్డి, కొరట్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, మిరాజోద్దీన్, ప్రమీల, రమాదేవి, రామారావు, జానీ మియా, మెదరమెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కాంపాటి సాయిలు అనారోగ్యంతో మృతి చెందడంతో స్పందించిన స్నేహితులు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. బాల్యమిత్రులు రూ. 5000 ఆర్థిక సహాయం మృతుని భార్య జానమ్మకు అందించారు. కుటుంబానికి తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నరహరి, మొక్క బిక్షపతి, సకినాల శ్రీనివాస్, గుండ్లపల్లి బుచ్చి రాములు, నాగిరెడ్డి వీరారెడ్డి, మంజుల, పద్మ, దేవదాసు, కాంపాటి కోటయ్య, కనకారావు, వెంకటరెడ్డి, పుష్పావతి, లక్ష్మయ్య, శ్రీను, యుగంధ ర్ తదితరులు పాల్గొన్నారు. సాయిలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఈనెల 27 వరకు పత్తి కొనుగోలు

నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :సీసీఐ ఆధ్వర్యంలో ఈనెల 27 వరకు జిల్లాలోని రైతుల నుండి పత్తి కొనుగోలు చేయనున్నారు. ముందుగా ఈనెల 20 వరకు మాత్రమే గడువు ఇచ్చారు. రైతుల విన్నపాల మేరకు ఈనెల 27 వరకు పొడిగించారు. ఈ మేరకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తమ వద్ద ఉన్న పత్తి విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకొని రావాలని అన్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్, పి జి టి పోస్ట్ ఖాళీగా ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్ పూర్తి చేయడంతో పాటు బీఈడీ లో ఇంగ్లీష్ మెథడాలజీ కలిగి ఉన్న మహిళ అభ్యర్థులు అర్హులు అన్నారు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 23న పాఠశాలలో నిర్వహించే డెమో కు సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. ఏప్రిల్ 23 వరకు మాత్రమే పనిచేసేందుకు అవకాశం ఉంటుంది అన్నారు.

## ఖుదాబక్ష్ పల్లి రైతుల ఆవేదన - పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని విజ్ఞప్తి

చండూరు. (మరిగూడ), ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా, మరిగూడ మండలంలోని ఖుదాబక్ష్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతులు తమ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు నెల్లికంటి సత్యం (సిపిఐ ఎమ్మెల్సీ ) కి వినతి పత్రం సమర్పించారు. 1996లో సీలింగ్ భూముల పంపిణీ రైతుల వివరాల ప్రకారం, 1996 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సీలింగ్ భూముల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వారికి సాగుభూమి కేటాయించబడింది. అప్పటి నుండి వారు అదే భూమిని నమ్ముకుని జీవనోపాధి సాగిస్తున్నారు. కొంత మంది రైతులు వ్యవసాయం చేస్తుండగా, మరికొందరు పశుపోషణ, మేకలు-గొర్రెల పెంపకం, పాడి గేదెల పెంపకం



చేపడుతున్నారు. అలాగే సీతాఫల సేకరణ, తునికి ఆకులు, తేనె, కట్టెలు సేకరించి హైదరాబాద్ నగరానికి వెళ్లి విక్రయిస్తూ తమ కుటుంబాలను పోషిస్తున్నారు. ధరణి చట్టం తర్వాత పేర్లు తొలగింపు అయితే ధరణి భూ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత భూమి రికార్డుల నుండి తమ పేర్లు తొలగించబడ్డాయని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో వారికి పట్టాదారు పాసు పుస్తకాలు జారీ కాలేదని, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అధికారులకు పలుమార్లు వినతులు ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, మండల తహశీల్దారు తదితర అధికారులకు అనేక మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని రైతులు వాపోయారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి తమ కుటుంబాల భవిష్యత్తు భూములపైనే ఆధారపడి ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పేర్లను భూమి రికార్డుల్లో చేర్చి పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేయాలని ఖుదాబక్ష్ పల్లి గ్రామ రైతులు కోరుతున్నారు. తమ సమస్యను శాసన మండలిలో ప్రస్తావించి న్యాయం చేయాలని వారు సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని కోరారు.




## కర్నాటి చంద్రమ్మ కి ఘన నివాళి



చండూరు. (మరిగూడ), ప్రభాతవార్త

తానేదారుపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి కర్నాటి అంజయ్య తల్లి కర్నాటి చంద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లికంటి సత్యం (సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ) ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రమ్మ సేవలను స్మరించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్, శాఖ కార్యదర్శి అబ్బనగోని కృష్ణయ్య, అడుమయ్య, జాల చంద్రయ్య, పాముల రమేష్, కొమురయ్యతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 వ ఉచిత కంటి వైద్య శిబిరం.

**నెలకొకసారి కంటి శిబిరం పెడతాం....**

**ధైర్యంగా ఆపరేషన్లకు వెళ్లి రండి అంటూ**

**మహిళలకు భరోసా ఇచ్చిన మునుగోడు**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

.మునుగోడు .ప్రభాతవార్త. ఫిబ్రవరి. 22

తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికి కంటి చూపు మెరుగవ్వాలనే తలంపుతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది.. ఆదివారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయం వద్ద చండూరు మున్సిపాలిటీలోని 10 వార్డుల ప్రజలతోపాటు, చండూరు మండలంలోని 19 గ్రామాల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ



వైద్య శిబిరాన్ని చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరధ , మున్సిపాలిటీ ,మండల నాయకుల తో ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి ఎవరెవరికి ఏ ఏ కంటి సమస్యలు ఉన్నాయని ఆరా తీసి మీకు నేనున్నానని భరోసా ఇచ్చారు... ఈ 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 610 మంది కి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో , 250 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు... కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 155 మంది ని వెంటనే ఆపరేషన్ల కొరకు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని మంగళవారం తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తారు.. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారికి మీకు నేనున్నానని ధైర్యంగా వెళ్లి ఆపరేషన్లు చేయించుకుని రండనిభరోసా ఇచ్చారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ... మీ రెండు కళ్ళు మంచిగా అయ్యేం తవరకు చూయించుకోండని మీకోసం ప్రతి నెల ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహి స్తామని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రుల వారి సౌజన్యంతో తన తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు...

## రాంరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం



చండూరు. (మరిగూడ), ప్రభాతవార్త

మర్రిగూడ మండలం, రాంరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇంటిని రావుల పాండు ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేనమలేని రవీందర్రావు, వేనమలేని పాపారావు, గ్రామ శాఖ అధ్యక్షులు కారింగు నరసింహ, బీమనగోని యాదయ్య, రావుల రాములు, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరుపంగి శ్రీనివాస్, వార్డు సభ్యులు లపంగి మహేందర్, వల్లపు భాస్కర్, ప్రదీప్ రావు, ఐతగోని శీను, వడ్డే లోకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సురక్షిత నివాసాన్ని కల్పించడంలో ఇంద్రమ్మ పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# చండూరు మార్కండేశ్వర స్వామి జాతర

చండూరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

చండూరు మార్కండేశ్వరస్వామి జాతరలో భాగంగా ఆదివారం ఉదయం విఘ్నేశ్వర పూజ,స్వస్తివాచనము,అంకురార్పణ,మంటపారాధన,అగ్నిప్రతిష్ఠ,ధ్వజారోహణ నిర్వహించారు.శ్రీ స్వామి,అమ్మవార్ల కళ్యాణ మహోత్సవమునకు పట్టు వస్త్రాలను పచ్చటి తోరణం,వివిద రకాలపూలతో అందంగా అలంకరించి నందిశకటం( ఎడ్లబండి)పై మగ్గమును ఏర్పాటుచేసి,పట్టు వస్త్రాలను తయారుచేసే ఆనవాయితీని చండూరు చేనేత కళాకారులు కొనసాగించారు.ఈ సందర్భంగా ఊరేగింపు



నిర్వహించారు. సాయంత్రం హోమము,బలిహరణ,భేరి పూజలు నిర్వహించారు. పట్టణ,పుర ప్రముఖులు,భక్తజనులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఆదివారం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం అనంతరం



25 బుధవారం విమాన రథోత్సవం,26 గురువారం అగ్నిగుండాలు,28 శనివారం శ్రీ భూనీళాసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి కళ్యాణము జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## జేబీ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం పూర్తి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణంలో జేబీ కాలనీలో పూర్తిగా అండర్ డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ పసునూరి యుగేందర్రెడ్డి తెలిపారు.కాగా నిర్మించిన డ్రైనేజీలకు,రోడ్ల వెంట రాకపోకలకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆదివారం మట్టితో రోడ్లకు మరమ్మత్తు పనులను చేయించారు.కార్యక్రమంలో సర్పంచ్ యుగేందర్రెడ్డితోపాటు ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య ఉన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో సర్వతోముఖాభివృద్ధి

నెక్కొండ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతనతో మానసిక వికాసం, సమాజ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ప్రాకార మరియు ముఖ ద్వార శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమానికి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కీ అశోక్ లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిన జీవితంలో ఉద్యోగ వ్యాపార పనులతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా మానసిక స్వాంతన, మనోవికాసం ఒనగరుతాయన్నారు. వ్యక్తిగత సామర్థ్యాలకి దైవానుగ్రహం తోడైతే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి సంపత్ రావు , కార్యదర్శి కంది నరసింహారెడ్డి ల ఆధ్వర్యంలో సాగిన కార్యక్రమంలో ఆలయ ప్రాకార, ముఖ ద్వార నిర్మాణ దాత మల్లంపాటి సంజీవరెడ్డి పద్మావతి, నవీన్ రెడ్డి స్రవంతి, డాక్టర్ నరసింహారెడ్డి.. డాక్టర్ సుకన్య రెడ్డి, భాస్కర్ రెడ్డి రాజ్యలక్ష్మి దంపతులచే పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అనుముల గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ శాస్త్రి ల ఆధ్వర్యంలో శంకుస్థాపన పూజ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మోడెం రాజు, కీర్తి రాము, యాట పూర్ణ చందర్, పెద్దమ్మల అరవింద్, డెక్క యాకయ్య, టిఆర్ఎస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, ఈదునూరి యాకయ్య, మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, గరికపాటి కృష్ణారావు, జన్ను కనుకరాజు, పాపిరెడ్డి, గంధం సుధాకర్, బిజెపి నాయకులు అంబాల రాంగోపాల్ పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై రజక సంఘం ఆగ్రహం

### వెలిమినేడులో జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దహనం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22,, ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై జరిగిన కిరాతక దాడిని నిరసిస్తూ చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారిపై చిట్యాల మండల రజక సంఘం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల కుమ్మెర గ్రామంలో జరిగిన కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా ఆలయంలోకి టికెట్ లేకుండా ప్రవేశించారనే సాకుతో గణేష్, చంద్రకళ, మోనిక అనే రజక కులస్తులపై అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసినట్లు సంఘం నాయకులు ఆరోపించారు. ఈ దాడిలో రెండు నెలల పసిబిడ్డను కాలితో తన్ని హతమార్చడం మానవత్వానికే మచ్చుతెచ్చే ఘటనగా వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని, చిన్నారి మృతికి కారణమైన నిందితులపై వెంటనే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని రజక సంఘం నాయకులు



డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల రజక సంఘం అధ్యక్షుడు గోలి మహేష్, వెలిమినేడు రజక సంఘం అధ్యక్షుడు గోలి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గోలి నరసింహ, గోలి గణేష్, పగిళ్ల యాదులు, కంభంపాటి ఆంజనేయులు, గోలి నరేష్, గోలి గణేష్ (చిన్న), గోలి సురేష్, గోలి సాయి కిరణ్, గోలి సాయిరాం, గోలి అరవింద్, వడ్డేపల్లి ఉపేందర్, గోలి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.




## పారదర్శక పాలన, అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలి

### : ఏం ఎల్ ఏ వేముల వీరేశం



**చిట్యాల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** పారదర్శక పాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా సేవ లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు. చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా పందిరి గీతా రమేష్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు యాదవ్, కౌన్సిలర్లను ఎంఎల్‌ఏ వేముల వీరేశం, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి లు శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, మేనేజర్ ఫాతిమా, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పోకల దేవదాస్, కాటం వెంకటేష్, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాస్, తెరటుపల్లి హనుమంతు, జడల చిన్న మల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి నర్సిరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, బోడ స్వామి, పాటి మాధవరెడ్డి, వేలుపల్లి వెంకటేశ్వర్లు, పల్లపు బుద్ధుడు, వాసా విద్యాసాగర్, మేడిశెట్టి శ్రవణ్, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బల సందీప రామ్ రెడ్డి ఉన్నారు.




## యూరియా యాప్ విధానంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి

### పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భీమిడి చిన్న వెంకట్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్ విధానం రైతులకు ఇబ్బందులు కలిగిస్తోందని రైతు బంధు సమితి గుండ్రాంపల్లి గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ భీమిడి చిన్న వెంకట్ రెడ్డి తెలిపారు. యాప్‌లో నమోదు చేసిన కొద్ది నిమిషాల్లోనే యూరియా స్టాక్ ఖాళీగా చూపించబడుతోందని, దీంతో రైతులు ఎరువు పొందడంలో తీవ్ర



సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట కీలక దశలో సరైన సమయంలో యూరియా చల్లకపోవడంతో వరి చేనుల ఎదుగుదల దెబ్బతిని, పంట దిగుబడి తగ్గే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక అవగాహన లేమి కారణంగా అనేక మంది రైతులు యాప్ వినియోగంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా యాప్ విధానంపై పునరాలోచన చేయాలని, పాత విధానంలోనే ఎరువుల దుకాణాల ద్వారా యూరియా పంపిణీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా వ్యవస్థను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో పయనించాలి

### తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ముత్యాలమ్మ, మారమ్మ దేవతల ఆలయ నిర్మాణ పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక నమ్మకాల కేంద్రబిందువులని అన్నారు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక వికాసం రెండూ సమాంతరంగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర



నాయకులు గుత్తా దేవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, కాంగ్రెస్ నాయకులు పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, జన్నపాల శ్రీను, పాకాల దినేష్, ఎలిమినేటి హరిప్రసాద్, మర్రి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నార్కెట్ పల్లిలో గోమాత గౌరీ జన్మదిన వేడుకలు

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**



గోమాత గౌరీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కెట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ పాల్గొని గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న విశిష్ట స్థానాన్ని వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక రంగం కీలక పాత్ర పోషిస్తోందని, గోశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గోమాత సంరక్షణ సమాజం మొత్తానికి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పూజా అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. గోమాత గౌరీ జన్మదినోత్సవాన్ని శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.



## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం అభినందనీయం

**కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త,**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తామని 250 గజాల స్థలం తో పాటు పెన్షన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టించడం జరిగిందని, గత ఎనిమిది సంవత్సరాల నుండి రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చీమ శీనన్న నాయకత్వంలో ఈరోజు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కట్టంగూర్ మండల అధ్యక్షుడు చెరుకు సైదులు అన్నారు. ఈమేరకు



ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుర్తింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నందుకు పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వివేక్ వెంకట్ స్వామి, ఎమ్మెల్యేలు మందుల సామేలు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లతో పాటు మాట్లాడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి పట్టుదల వల్లనే ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉద్యమకారుల ఫోరం కట్టంగూరు మండల అధ్యక్షుడు చెరుకు సైదులు తో పాటు ఉద్యమకారుల పురం జిల్లా నాయకులు తలారి యాదగిరి, రేఖల బిక్షం, కొమనబోయిన నరసింహ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిక్కుళ్ళ వెంకటయ్య మృతి పట్ల సంతాపం - కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కట్పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 22:**



గ్రామానికి చెందిన చిక్కుళ్ళ వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు అకస్మాత్తుగా మృతిచెందారు. ఆయన మరణం గ్రామంలో విషాదాన్ని నెలకొల్పింది. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి (కిట్టు) వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేసి, చిక్కుళ్ళ వెంకటయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డే భూపాల్ రెడ్డి , సాగర్ల సైదులు, చిక్కుళ్ళ శంకరయ్య, చిక్కుళ్ళ శివ, మేడి నవీన్, చిక్కుళ్ళ రాజశేఖర్, మహేష్ , సాగర్ల శంకర్. తదితర పార్టీ నాయకులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మృతునికి శ్రద్ధాంజలి ఘటించారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవా లాల్

ఆ మహనీయుడి అడుగుజాడల్లో పయనించాలి

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.





**దేవరకొండ, పిబ్రవరి 22, ప్రభాత వార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు. హైదరాబాద్ గుర్రంగూడలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆ మహనీయుడి అడుగు జాడల్లో పయనించాలని పిలుపునిచ్చారు.యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అంటూ అభివర్ణించారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికారంగా నిర్వహించిందని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేసిందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి గిరిజనులకు రాజ్యాధికారంలో కీలక భాగస్వామ్యం చేసిన ఘనత కేసీఆర్ దేనని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో బంజారా హిల్స్‌గా పిలుచుకుంటున్న ప్రాంతంలో మూడు శతాబ్దాల క్రితమే సేవాలాల్ మహారాజ్ నడయాడారని, అదే బంజారాహిల్స్ నేలమీద వారి పేరుతో నిర్మించిన భవన్‌లో బీఆర్ఎస్ సర్కార్ అధికారికంగా నిర్వహించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవిస్తే అణగారిన వర్గాల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి తగిన గుర్తింపు దక్కుతుందనడానికి వారి జయంతి ఉత్సవాల నిర్వహణ మరో ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు. అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటానికి సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి గొప్పదని వెల్లడించారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకొనే దిశగా సంత్ సేవాలాల్ జీవితాంతం పోరాటం సాగించారని పేర్కొ న్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా ఉన్న లంబాడా/బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందని వివరించారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి, విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని గుర్తుచేశారు. గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు, ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు తదితర రంగాల్లో బీఆర్ఎస్ సర్కారు అనేక కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున, అత్యంత ఖరీదైన ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతోనే బంజారా భవన్‌ను వారి ఆత్మగౌరవం ఉట్టిపడేలా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. ఇందులో సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన చేసిందన్నారు. గిరిజనులంతా ఐకమత్యంతో మెలిగి పార్టీలకు అతీతంగా కృషి, పట్టుదలతో పరస్పర సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న హజ్రత్ అబ్బాస్ దర్గా ఉర్సు

**చింతపల్లి ఫిబ్రవరి 22ప్రభాత వార్త :**





మండలపరిధిలోని పీకేమల్లేపల్లిలో హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మరో జాన్పహడ్ దర్గాగా పేరుగాంచిన హజ్రత్ అబ్బాస్ దర్గా షరిఫ్ ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.హజ్రత్ అబ్బాస్ దర్గా షరిఫ్ 57వ గంధం ఉరుసు ఉత్సవాలు వేలాది భక్తుల నడుమ భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. దర్గా ముత్తవల్లి జనాబ్ మహమ్మద్ చాంద్ పాషా చేత గంధం ఒంటెపై భక్త జన సందోహముతో ఊరరేగింపుగా వెళ్ళి తెల్లవారు జామున స్వామికి సమర్పించారు. బ్రహ్మాం డమైన సాంస్క ృతిక కార్యక్రమాల మధ్య, విద్యుత్ కాంతుల నడుమ ప్రారంభమయిన ఉరుసు వేడుకలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. 75 అడుగుల ఎత్తులో ఎలక్ట్రిక్ ఫోకసింగ్తో నిర్మించిన మక్క మదీన బొమ్మ భక్తులను ఎంతగానో అలరించింది.కుల మతాలకు అతీతంగా నిర్వహించే ఉరుసు ఉత్స వాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.దర్గా ముతవల్లి చాంద్‌పాష వారికీ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. భక్తులచే సోమవారం చిరాకులు (దీపారాధనలు) న్యాజులు (కందూరు), మొక్కుబడులు చెల్లించబడుతాయని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

## కన్నుల పండుగగా రథోత్సవ కార్యక్రమం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి ఫిబ్రవరి 22 ప్రభాత వార్త :** మండల పరిధిలోని నెల్వాలపల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి మల్లన్న స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి.ఆదివారం తెల్లవారు జామున రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది, రథోత్సవ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,టిపిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరినాయక్, సర్పంచులు ఆవుల మహేశ్వరి మల్లయ్య,కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఉజ్జీని హేమలత నరేందర్ రావు తంగెళ్ల రామకృష్ణ, యాచారం యాదిగౌడ్, కాయితి జితేందర్ రెడ్డి,గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎలిమినేటి నరసింహ, గుణమోని కొండల్,ఉప సర్పంచ్ బండ్ల నాగయ్య,వినోద్ గౌడ్,మాస భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

## మున్సిపాలిటీ నూతన పాలకవర్గానికి బిసి సంఘం ఘన సన్మానం

దేవరకొండ, పిబ్రవరి 22, ప్రభాత వార్త :





దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన మున్సిపల్ చైర్మన్ పున్నా శైలజ వెంకటేష్, వైస్ చైర్మన్ తబుసం మరియు కౌన్సిలర్లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేష్ మాట్లాడుతూ బీసీ సంఘ బలోపేతం కోసం, మున్సిపాలిటీలను బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేస్తానని తెలిపారు. నజీర్ మాట్లాడుతూ బీసీ సంఘం బలోపేతం కోసం ఉద్యమాలను ఉధృతం చేయడానికి ముందుంటానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు 20 మంది వార్డ్ కౌన్సిలర్లు అందరూ వార్డులో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి వార్డు సభ్యులందరికి న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి ,రెడ్డి కోటేశ్వరరావు, ఎండి రంజాన్ బెగ్, కొండ్రపల్లి శ్రీను ,వరికుప్పల శ్రీను, కురెళ్ళ కృష్ణ చారి, పున్నం వెంకటేష్ నేత ,మెరుగు శీను, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ స్టార్ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స......

**చింతపల్లి ఫిబ్రవరి 22ప్రభాత వార్త :**



మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రంలోని లైఫ్ స్టార్ హాస్పిటల్ లోఖిఆదివారం డాక్టర్ల బృందం అరుదైన శస్త్ర చికిత్స చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తమ్మలోనిగూడెం గ్రామానికి చెందిన శ్రీలేఖ (26) సంవత్సరం నుండి కడుపు నొప్పితో బాధపడుతున్నారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి సుమారు మూడు గంటల పాటు శ్రమించి అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, నైపుణ్యంతో సుమారు 3.5 కేజీల కణితిని జాగ్రత్తగా తొలగించినట్టు లైఫ్ స్టార్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ వినోద్, డాక్టర్లకు శ్రీలేఖ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి .ఆర్ అంబేద్కర్

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

బలహీన వర్గంలో జన్మించి బడి బయటనే చదువుకొని అనేక అవమానాలు దిగమింగి, ఉన్నత విద్యబ్యాసం చేసి ప్రపంచమేధావిగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ జెడ్పిటిసి సందిగారి బస్వయ్య అన్నారు. మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ 35వ జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త మాత్రమే కాదని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఉచిత స్కాలర్షిప్లు, రిజర్వేషన్లు అంతకంటే కాదని అంబేద్కర్ సమానత్వాన్ని కాంక్షి ంచారన్నారు. జనాభాలో పదిశాతం ఉన్న అగ్రవర్ణాలకు, తొంబైశాతం ఉన్న అణగారిన వర్గాలకు మధ్య ఒక స్పష్టమైన సైద్ధాంతిక గీత గీశారన్నారు. అసమానతలను పెంచి పోషించాలనుకునే అగ్రవర్ణ సమాజానికి, సమసమాజం, ప్రజాస్వామ్య, గణతంత్ర విలువలు కావాలనుకునే అణగారిన సమాజానికి మధ్య సామాజిక రాజకీయ సాంస్కృతిక భావజాల పోరాటం చేశారని గుర్తు చేశారు. భారత ప్రజలందరి మధ్యా స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ప్రజాస్వామ్య, గణతంత్ర భావాలు విరజిల్లాలని కలలను రాజ్యాంగంలో పొందుపరిచాడని కొనియాడారు. బ్రిటిష్ పాలకులపై రాజీపడని స్వాతంత్ర్య పోరాటం సాగిస్తూనే, మరోపక్క నాటి అగ్రవర్ణ నాయకులతోనూ అంతే స్థాయిలో తీవ్ర పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం అగ్రవర్ణాల వారే పాలకులై, అణగారిన వర్గాలను బానిసలుగా మార్చకూడదని



భావించాడన్నారు.ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ప్రజలకందించాడు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలని ఆకాంక్షి ం చాడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజుల్లో ఏదో హడావిడి చేయడం కాదు.రాజ్యాధికారంతో సమాజాన్ని మార్చడం. సమాజంతో రాజ్యాధికారానికి రావడందీన్ని పునరావృతమయ్యేలా సామాజిక పరివర్తన చేయడమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, మాజీ గ్రామ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, ఎమ్మార్పీఎస్గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డు సభ్యులు ఆర్మల్ల లావణ్య శ్రీకాంత్, బొడ్డు రజిత భాస్కర్,మంద భాస్కర్,కడెం వెంకటేష్, కడెం అశోక్, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ భూషపాక మల్లేష్, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగస్వామి, మాజీ వార్డ్ సభ్యులు దేశం శ్రీకాంత్,చిన్నగల్ల లక్షీ ్మనారాయణ, చిన్నగల్ల గణేష్, బొడ్డు శివ బాబు, సంధిగారి చందు, మంద భాస్కర్, మునిగళ్ళ మల్లేష్ , కుర్మిండ్ల భాను, మునిగళ్ళ కృష్ణ, శివగల శివ,మంద ఆనంద్, ముల్గారం ముఖేష్, బండమీద భరత్, శివగల గౌతమ్,బత్తుల నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 23 న కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నా ను విజయవంతం చేయాలి

**రామన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవాత్తెలంగాణ**

గ్రామ పంచాయతీ కార్మికులందరూ ఫిబ్రవరి 23 న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం నెలకు 26000 రూ ఇవ్వాలని, 51 జి.ఓ రద్దు చేయాలని కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ నమోదు



కాని కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ నాయకులు బొడ్డు సాలయ్య, గాదె చంద్రయ్య, మంటి నాగరాజు, నకరికంటి పరశురాములు, బాచుపల్లి సైదులు, కే వెంకటేశం,మేడి రామచంద్రం, నాగ స్వామి, నారపాక అండాలు, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు యువతలో శారీరక దృఢత్వం క్రమశిక్షణ పెంపొందిస్తాయి

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. మండలంలోని రుద్రవెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రుద్రవెల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 6 పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల నవనీత శ్యామ్ గౌడ్ ఏర్పాటుచేసిన జెర్సీలను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పోటీలు గ్రామీణ యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.క్రీడలు మానసిక



ఉల్లాసాన్ని అందిస్తాయని, అదేవిదంగా గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవల్లి సర్పంచ్ జిల్కపల్లి సరళ అశోక్ రెడ్డి,ఉపసర్పంచ్ చిరంజీవి,నాయకులు గోలి నర్సింహా రెడ్డి, ఎండీ అక్బర్,పాండాల రమేష్ గౌడ్, వార్డ్ సభ్యులు సుర్వి బాల్ రెడ్డి,కొత్త యాదగిరి, దోసపాటి జంగయ్య, కర్షక నవీన్ కుమార్, ఎండీ జానీ, దోసపాటి శ్రీనివాస్, తొర్పునూరి రవి గౌడ్, కర్షక ప్రవీణ్, పాండాల శ్రీనివాస్, జంగయ్య, ప్రసాద్,ఆర్ పిఎల్ నిర్వాహకులు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పదేళ్ల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయి

**మోత్కూర్, ఫిబ్రవరి 22 (**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వివేకానంద విద్యా మందిర్లో 20052006 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకచోట చేరి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ మినీ ఫంక్షన్ హాల్ ఈ కలయికకు వేదికగా నిలిచింది.దాదాపు ఇరవై ఏళ్ల తరువాత సహాధ్యాయులను కలుసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ, విలువలు, నైతిక బోధనలకు ప్రతీకగా నిలిచిన తమ పాఠశాల గురించి వారు గర్వంగా ప్రస్తావించారు. అప్పటి గురువులు అందించిన మార్గదర్శకతే తమ జీవిత ప్రస్థానంలో విజయాలకు పునాది అయిందని అనేక మంది పేర్కొన్నారు.తమ శిష్యులు వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని చూసి ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్ననాటి మిత్రులతో మళ్లీ కలుసుకోవడం పాత జ్ఞాపకాలను తలపిస్తూ అందరికీ ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ఆరంభంలో మరణించిన సహచరులు నాగవెల్లి నాగభూషణం, జయశ్రీ, నాగవెల్లి రఘుమోహన్, అశోక్, జనార్ధన్తో పాటు గంట దిలీప్ రెడ్డి, కొణతం నిశాంత్ రెడ్డి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు బిట్ల ఆనంద్, సురిగల రామచంద్రు, బాసాని రాములు, పోలోజు వెంకటేష్, మాశెట్టి వెంకన్న, నాగవెల్లి మాధవ్, నాగవెల్లి భార్గవ్, నాగవెల్లి రాజలక్ష్మి ్రీ, రాజిడి జ్యోతి, ఎండి కుబ్రాభి తదితరులు పాల్గొన్నారు.






## సి.ఎం. కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**వలిగొండ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



నల్గొండ జిల్లా మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలో భాగంగా లోతుకుంట మోడల్ స్కూల్ విద్యార్థులు ఖో ఖో పోటీలో నలుగురు విద్యార్థులు తి.లోకేష్ కుమార్, దీ.ప్రశాంత్ కుమార్, శి.నిఖిల్, రీ.ప్రణీత్ సాయి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారుఅని ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఆదివారం తెలిపారు.వీరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి, మండల విద్యాధికారి ఎస్ భాస్కర్, ఎస్సై యుగంధర్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రయిసున్నీస బేగం, ఎస్ఎంసి చైర్మన్ పాక సరిత గ్రామ సర్పంచ్ రాములు యాదవ్ ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

## మహాదేవపూర్ లో శతాధిక వృద్ధురాలు మృతి

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన వెంగళ లక్ష ్మమ్మ (101) శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష ్మమ్మకు ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు.101 ఏళ్ల వయసులో కూడా సొంతంగా ఆమె తన పనులు చేసుకునేదని ఇతరుల మీద ఆధారపడలేదన్నారు. గత సంవత్సరం 100 సంవత్సరాల జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గత నెల రోజులుగా అనారోగ్య బారినబడి లక్ష ్మమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్రిటిష్ పాలనలో జన్మించి, రజాకారుల పాలనలో పెరిగి, స్వతంత్ర పాలనలో దాంపత్య జీవితాన్ని గడిపి, స్వరాష్ట్ర పాలనలో పెన్షన్ పొంది, చివరికి మహాదేవపురం గ్రామపంచాయతీ ప్రత్యేక పంచాయతీగా ఏర్పడి పాలను కూడా చూసి లక్ష ్మమ్మ మరణించిందని గ్రామస్తులు పేర్కొంటూ ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. లక్ష ్మమ్మ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులందరూ విషాదంలో మునిగిపోయారు. శతాధిక వృద్ధురాలు మరణించడంతో ఆ గ్రామ సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు వాకిటి సంజీవరెడ్డి, వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ సంతాపం తెలియజేసి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, క్లబ్ అధ్యక్షులు ముక్కెరి నరసింహ, రాపోలు వేణు, కర్నాటి నరసింహ, సీత భాస్కర్, వనం మన్మోహన్, ఏలే హరిశంకర్,రాపోలు శ్రీనివాస్, మంగళపల్లి రమేష్, రచ్చ భాస్కర్, బండారి లక్ష ్మణ్, రామిడి యాదిరెడ్డి, దుద్యాల రామకృష్ణ, రామిడి నరేందర్ రెడ్డి,రామిడి వెంకట రెడ్డి, నామాల శ్రీనివాస్, బోద్దుల పాండు, బోగ నటరాజ్, కూరపాటి స్వామి, గంజి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

నాగర్ కర్నూలు జిల్లాలో కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసి,రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక అమరవీరుల స్తూపం వద్ద బీసీ జేఏసీ, రజక సంఘాల ఆధ్వర్యంలో పసిపాప మృతికి కారణమైన వారిని శిక్షి ంచాలని స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దోషులకు శిక్ష పడే దాక బీసీ జేఏసీ, రజక సంఘాల పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్యరజక, కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, ఎస్ పి నాయుడు,



తుపాకుల తుకరం, వెంకన్న, సైదులు, నారాయణ బాలరాజు, యాదగిరి, దోమలపల్లి నవీన్, రాంగౌడ్, శ్రీనివాస్, స్వాతి, లావణ్య, త్రివేణి, పార్వతి,గాయత్రీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు సోమవారం మిర్యాలగూడలో జరగనుందని, బంజారా సోదర సోదరీ మణులు ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సేవలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ గిరిజన బంజారాలు అత్యంత వైభవంగా జరుపుకునే సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జయంతి రోజున మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి సంత్ సేవాలాల్ భవనం ఎన్ఎస్పి క్యాంప్ వరకు గిరిజన సంప్రదాయ వేషధారణ డప్పు వాయిద్యాలతో ఆటపాటల ద్వారా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహాభోగ్ బండారో కార్యక్రమం నిర్వహిస్తున్నమని



చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు అధికారులు అనధికారులు, విద్యావంతులు మహిళలు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొర్రనాగునాయక్, రవితేజ నాయక్, సర్పంచులు సిద్దు నాయక్,శ్రీహరి, మండల విద్యాధికారి ధర్మానాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ నాయక్,కృష్ణ కాంత్ నాయక్, కృష్ణా నాయక్,మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



మున్నూరు కాపులు ఆర్థికంగా ఎదగాలి అని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 15వ వార్డు అక్షర స్కూల్లో ఎలిమినేటి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి వచ్చిన నూతన కౌన్సిలర్ల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి మున్నూరు కాపు యువత సమాజానికి దిక్సూచిగా నిలువాలని అప్పుడే సమాజంలో మున్నూరు కాపులకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. కౌన్సిలర్ల కు బాధ్యత పెరిగిందని అన్నారు. 5 సంవత్సరాలు వార్డును అభివృద్ధి చేస్తే తర్వాత మళ్లీ వార్డు ప్రజలు మిమ్మల్ని గెలిపించుకుంటారని అన్నారు. వార్డులో ఎవరైనా మున్నూరు కాపు కులానికి చెందిన వాళ్లు సహాయానికి వస్తే మన వంతుగా సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు వాళ్లకు ఎలాంటి సమస్యలు వచ్చిన జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ కు తెలిపితే మా దృష్టికి తీసుకొస్తారని తెలిపారు. సంఘం అభివృద్ధికి ప్రతి గ్రామం, వార్డు లో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోండూరు వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ ఈసీ మెంబర్ గడేకర్ల సత్యనారాయణ, మున్నూరు కాపు మహాసభ టౌన్ అధ్యక్షుడు దేగల రమేష్, జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల వీరన్న, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు చెంచాల మణిలత శ్రీనివాస్, పిల్లల భవాని రమేష్, చిట్టిపోలు రమేష్, గాలి సాయి, మదంశెట్టి వీరన్న, శ్రీనివాస్ నాయుడు, నరేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడు రెళ్ళ లోకేష్ "చెస్" లో వరల్డ్ రికార్డ్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ డిస్టిక్ వి 104 ఏ రీజియన్ 10 ఆధ్వర్యంలో డైమండ్ చెస్ అకాడమీ వారి రెళ్ళ లోకేష్ చెస్ క్రీడల్లో వరల్డ్ రికార్డ్ సృష్టించారు. హైదరాబాద్ నగరంలో దుండిగల్ ఆశ్రమంలో నిర్వహించిన చెస్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండల కేంద్రానికి చెందిన రెళ్ళ కిరణ్ కుమార్ భాగ్యలక్ష్మి ్మ దంపతుల కుమారుడు 12 సంవత్సరాల లోకేష్60 బోర్డులను 24 నిమిషాలలో చదరంగంలో విజయం సాధించి వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా నారాయణరావు, ఆత్మీయ అతిథులుగా కార్పొరేటర్ సుధాకర్, రామచంద్రగౌడలు హాజరైనారు. చదరంగం లో వరల్డ్ రికార్డు సృష్టించిన లోకేష్ ను పలువురు అభినందించారు. లోకేష్ కు డైమండ్ చెస్ అకాడమీ ఫౌండర్ మాశెట్టి దివ్యశ్రీ, కో ఫౌండర్ అంకిత



విజేత కప్ అందజేయగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మా శెట్టి శ్రీనివాస్( డైమండ్) లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి గోల్డ్ మెడల్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిల శ్రీరామ్, కొత్తూరి వేణుగోపాల్, అనిత, బాలమణి, మాశెట్టి రమేష్ లక్ష్మి ్మ పార్వతి బొడ్డు జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం బలోపేతం

## భవన నిర్మాణానికి కృషి చేయాలి

## యాదవ్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

కౌన్సిలర్ లు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని రాష్ట్ర నాయకులు సర్నాల వెంకన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ బట్టు రమాదేవి వెంకట్ యాదవ్, మిర్యాలగూడ డివిజన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ్ లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని యాదవ సంఘ భవనం నాగార్జుననగర్ నందు పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన మిర్యాలగూడ పురపాలక సంఘం ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన యాదవ కౌన్సిలర్ లకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు విజయం సాధించిన యువ కౌన్సిలర్ లు యాదవ సంఘానికి, బహుజన సమాజానికి సేవ చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి ప్రజల మనసును చూరగొనాలని అప్పుడే సమాజానికి సేవ చేసిన వాళ్ళు అవుతారని, అలాగే



యాదవ సంఘం బలోపేతానికి, భవన నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కౌన్సిలర్లు గంగుల బిక్షం యాదవ్, పుట్టపాక శ్రీనివాస్ యాదవ్, పొదిల నిక్షి త్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వెంకట్ యాదవ్, రాయినిపాలెం సర్పంచ్ చిలకల మురళియాదవ్, నల్లగొండ జిల్లా సాంస్కృతిక కార్య కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, వార్త లక్ష ్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మెండె సైదులు యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం బాధ్యులు దొంకల వెంకటేశ్వర్లు, గొట్టె నాగేంద్ర, చిర్ర మల్లయ్య, చల్లా రవికుమార్, కలికినబోయిన కోటయ్య,కుర్ర లింగరాజు, నాగేందర్, సాయి

# ప్రజావాణి కార్యక్రమం,యధాతథం

**సూర్యాపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

# నాగర్ కర్నూల్ ఘటనపై శాయంపేటలో నిరసన

**. శాయంపేట,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త)**

శాయంపేట మండలం కేంద్రంలోని వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కమ్మెర గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన కుటుంబంపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు జాలిగాపు అశోక్ మాట్లాడుతూ, కమ్మెర గ్రామంలో దేవాలయ దర్శనానికి వెళ్లిన బాధిత కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అనుచరులు అవమానించి దాడి చేశారని ఆరోపించారు. ఘటనలో గణేష్ అనే యువకుడిని బంధించి వేధించడమే కాకుండా, కుటుంబ సభ్యులపై కూడా దాడి జరగడంతో రెండు నెలల పసికందు మృతి చెందినట్లు తెలిపారు.బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆరోపిస్తూ, వెంటనే సంబంధిత వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనకు బహుజన సంక్షేమ సంఘం(బిఎస్ఎస్),అంబేద్కర్ విద్యార్థి సమైఖ్య( ఏబిఎస్ఎఫ్) సంపూర్ణ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో మారపల్లి క్రాంతి కుమార్,రాయరాకుల మొగిలి,మొగం సుమన్,కొమ్మరాజు ప్రశాంత్,నాగుల పవన్ కళ్యాణ్, మారపల్లి విజయ్ కుమార్, సుధాకర్ (డాన్), రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల క్షేత్రస్థాయి పర్యటన,పరిశీలన

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య, మంచినీటి ఇబ్బందులు ఇతర అభివృద్ధి సమస్యల పరిష్కార మే లక్ష్యంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు లు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ తో పాటు మున్సిప ల్ అధికారులతో కలిసి ఆదివా రం పట్టణం లోని 21వ వార్డ్ లో క్షేత్ర స్థాయి పర్యటన, పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఎక్కడెక్కడ అవసర మైన చోట్ల వీధి దీపాలు ఏర్పా టు చేయాలో, సీసీ రోడ్ ల ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం చెత్త సేకరణ తో వార్డును పచ్చ దనం పరిశుభ్రత విషయంలో స్థానికులు ఇచ్చిన దరఖాస్తు లను సంబంధిత విభాగాల అధికారుల తో మాట్లాడి ఈ విషయంలో దశలవారీగా పరి ష్కార చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్



మున్సి పల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లి కార్జునరావు మాట్లాడు తూ హుజూర్ నగర్ మున్సి పాలిటీ అభివృద్ధిలో భాగంగా 21 వ వార్డు లో అన్ని రంగాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అర్హులకు ఇందిరమ్మ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశో క్, ఇంజ నీరింగ్ విభాగం డి వినోద్ కుమార్, పర్యావరణ ఏ ఈ రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ వీర్ల పాటి భాస్కర్,కె వి ఎన్ మూర్తి, చల్లా కృష్ణయ్య, దోసపాటి నర సింహారావు, త్రిపురం అంజయ్య ఎల్లావుల సైదులు, ఎర్రంశెట్టి పిచ్చయ్య, చలపతి రావు, గొట్టే నాగరాజు యాదవ్ బొడ్డు గోవిం దరావు సలిగంటి గణేష్, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, రఫీ, ఉద్దండు యాదగిరి, స్వరూప నవ్య,అప్పా రావు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.




# టీచర్స్ కాలనీ అభివృద్ధికి కృషి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :



టీచర్స్ కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని హుజూర్ నగర్ మున్సిపా లిటీ లోని 17, 26 వ వార్డుల నుంచి ఇటీవల గెలు పొందిన కౌన్సిలర్లు బెల్లంకొండ సంధ్య అమర్, బెల్లంకొండ లలితా శ్రీనివాస్ లు అన్నారు ఆదివారం టీచర్స్ కాలనీ లోని జ్ఞాన సరస్వతి మినీ కమ్యూనిటీ హాల్లో ఇరు వురి కీ కాలనీ అభివృద్ధి కమిటీ తరు పున శాలువాలతో ఘన సన్మా నం చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పట్టణంలో వేరే వార్డులకు కౌన్సిలర్లుగా ఎన్నికైన 27వ వార్డులోని టీచర్స్ కాలనీ స్థానికులం కావున ఈ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేయ డానికి ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఎం ఎస్ ఎన్ రాజు అధ్యక్షత వహిం చగా అభివృద్ధి కమిటీ సభ్యులు మంత్రి ప్రగడ అప్పారావు, చంద్ర మోళి, గడ్డం వెంకటేశ్వర్లు, రంగా రెడ్డి, ప్రసాద్, వీరస్వామి, రమే ష్, ఫణి, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నేరుగా యూరియా సరఫరా చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

యూరియా కొరతను నివారించి అవసరం ఉన్న ప్రతి రైతుకు సహకార



సంఘాల ద్వారానే అందజేయాలని యాప్ విధానం రద్దు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యద ర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు డిమాండ్ చేశారు. ఆదివారం హుజూ ర్ నగర్ పట్టణంలో సిపిఎం కార్యా లయంలో నిర్వహించిన మండ ల కమిటీ సమావేశానికి అయన హాజరై మాట్లాడుతూ రైతులకు డిమాండ్ కు సరిపడే యూరి యా అన్నీ సహకార సంఘాల ద్వారా ఇవ్వాలన్నారు. యాప్ లో నమోదు పద్ధతి వల్ల రైతులు పట్టణాలకు దూర ప్రాంతాలకి వెళ్లి యూరియా తెచ్చుకోలేక ఇబ్బంది పడుతున్నారని తెలి పారు. కేంద్ర ప్రభుత్వం 2005 లో వామపక్షాల పార్టీల ఒత్తిడి మేరకు వచ్చిన పని గ్యారంటీ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో జాబు కార్డులు కలిగిన ప్రతి కూలికి 100 రోజులు పని విధానం ఎత్తివేసి జి రామ్ జి పేరుతో కొత్త పథకం అమలు కు కుట్రలు చేస్తుందన్నారు. రైతుల ను దివాలా తీసే విత్తన విద్యుత్ సవరణ చట్టా లు తెచ్చి అన్యా యం చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ కంపెనీలకు మేలు చేయాలని చూస్తుందని విమర్శించారు. అర్హులైన పేద లందరికీ ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేయా లని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి. బ్రహ్మం మండల కార్యదర్శి పోసనబోయిన. హుస్సే న్ తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీ నరసమ్మ షేక్ సైదా మదూరి నరసింహాచారి నెట్టి వెంకటేశ్వర్లు మీగడ రాములు, చీకూరీ తిరపయ్య చందాల బిక్షం వెల్లంశెట్టి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# జాన్ పహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు



**పాలకీడు ఫిబ్రవరి, 22, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో పౌరసరపరాల, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.5, లక్షల, సిసి రోడ్ నిర్మాణ పనుల కొరకు ఆదివారం శంకుస్థాపన చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేలావత్ కవిత, గ్రామ పార్టి అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ఎస్ కే బాల సైదా, వార్డ్ మెంబర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉషారాణి

సీఎం కప్పు కబడ్డీ క్రీడలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి

**గరిడేపల్లి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించటం ఎంతో గర్వకారణమని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ నాగమణి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో గడ్డిపల్లి పాఠశాలకు చెందిన అమ్మనబోయిన ఉషారాణి తన ప్రతిభను చాటుకుందన్నారు. గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అమ్మనబోయిన ఉషారాణి సీఎం కప్ బాలికల విభాగంలో కబడ్డీ క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. పెన్ పహాడ్ మండలం దూపహాడ్ గ్రామానికి చెందిన అమ్మనబోయిన నాగరాజు, వీర కుమారి దంపతుల కుమార్తె అమ్మనబోయిన ఉషారాణి పాఠశాలలో పదో తరగతి చదువుతుందని, సీఎం కప్పు కబడ్డీ క్రీడలను గత నెల 22న గ్రామస్థాయి,28న మండల స్థాయి,ఈనెల 6న డివిజన్ స్థాయి,17న జిల్లాస్థాయిల్లో ఆయా పాఠశాలల,



మండలాల, డివిజన్లో కబడ్డీ క్రీడలను నిర్వహించారని తెలి పారు. జిల్లా క్రీడలను సూర్యపేట జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్వ హించారు. అంచలంచలుగా ప్రతి చోట ప్రతిభ కనబరిచిన ఉషారాణి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలు ఈ నెల 20న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై గడ్డిపల్లి పాఠశాలకు, తన స్వగ్రామం దుహపాడుకు గుర్తింపు తెచ్చిందని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉష రాణిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన ఉషారాణి మున్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం కలగాలని వారు కోరారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

**నేరేడుచర్లఫిబ్రవరి 22 ప్రభాతవార్త** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని ఆదివారం మండలంలోని బూరుగుల తండా గ్రామంలో ఘనంగా ని ర్వ హిం చా రు. ఈసందర్భంగా నేరేడుచర్ల



ఎస్సై రవిందర్, సర్పంచ్ నాగు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నా పత్రాలు

నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఈనెల 25 నుండి జరగనున్నఇంటర్ పరీక్షల లో భాగంగా ఆదివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ప్రశ్నా పత్రాలు నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి, కట్టుదిట్టమైన భద్రతా కల్పించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్పంధన జూనియర్ కళాశాలలో ప్రారంభం కానున్న ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ట్రంక్ పెట్టలో భద్రపరిచి పోలీస్ స్టేషన్లో లో ఉంచారు. అనంతరం కస్టోడియన్ ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి స్థానిక కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని, మాస్ కాపీంగ్కు తావు లేకుండ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ సూపర్ డెంట్ వీరన్న, డిపార్టెమ్మెంట్ ఆఫీసర్ తీగల రమేష్, నాగరాజు, అధ్యాపకులు సతీస్, అంజయ్య, రాజు, శ్రీను, పోలీసులు ఉన్నారు.



# నూతన పాలకవర్గంతోనైనా అభివృద్ధి జరిగేనా..?

**ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన నూతన పాలకవర్గంతో పట్టణ అభివృద్ధి వేగం పెరుగుతుందా లేదా అన్న సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన పలు కీలక పనులు ఇప్పటికీ అసంపూర్తిగానే ఉండటంతో పట్టణ వాసులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తి





కాలేకపోయిన ప్రధాన పనులలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, పాత మున్సిపల్ భవన నిర్మాణం, రైల్వే ఆర్ ఓ బి (రోడ్ ఓవర్ బ్రిడ్జ్) పనులు ముఖ్యంగా ఉన్నాయి. ఈ పనులు ఎప్పటికప్పుడు వాయిదా పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచినా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కొత్త పాలకవర్గం కనీసం పెండింగ్ పనులను పూర్తి చేసి పట్టణానికి మౌలిక వసతులు అందిస్తుందా అనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారంలోకి వచ్చిన నూతన నాయకత్వం ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసి ఆలేరు



పట్టణాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.




క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్ పంపిణీ రాజాపేట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త రాజాపేట మండల కేంద్రంలోని మార్నింగ్ వాక్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎర్ర గోకుల జశ్వంత్ ఆదివారం క్రికెట్ బ్యాట్ పంపిణీ చేశారు. యువకులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా మార్నింగ్ వాక్ క్రీడాకారులు జశ్వంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అలంకారంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపు

**యాదాద్రి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మో త్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగుతు న్నాయి. ఉత్స వాల్లో భాగంగా స్వామివారు ఆదివారం ఉదయం శ్రీకృష్ణ అలంకారంలో దర్శనమిచ్చి, సాయంత్రం పొన్న వాహనంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను పరవశిం పజేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. వేదపం డితుల వేదఘోషల మధ్య విశేష అభిషేకాలు, అర్చనలు, సహస్రనామార్చనలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారిని శ్రీకృష్ణుని రూపంలో అలంకరించారు. పీతాంబ రధారి, మురళీగానముతో గోపాలకృష్ణుని సౌందర్యాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ఈ అలంకారం భక్తులను భక్తిరసంలో ముంచెత్తింది. తలపై నవరత్న కిరీటం, మెడలో పుష్ప హారాలు, చేతిలో వేణువు ఇలా శ్రీకృష్ణ స్వరూపంలో లక్ష్మీనరసిం హుడు దర్శన మివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండితులు వివరించిన ప్రకారం, శ్రీకృష్ణ అలంకారం భక్తులకు ధర్మ రక్షణ భక్తపరిరక్షణ,అలాగే దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ అనే సందే శాన్ని అందిస్తుంది. శ్రీకృష్ణుడు గోకులంలో గోపికలకు, గోపా లులకు ఆనందాన్ని పంచిన ట్లే, యాదాద్రి క్షేత్రంలో స్వామి వారు భక్తులకు అను గ్రహం కురిపిస్తున్నారని వారు తెలిపారు.సాయంత్రం వేళ పొన్న వాహన సేవ



ఘనంగా నిర్వ హించారు. పొన్న వృక్షం పవిత్రతకు, శుభసూచకానికి ప్రతీకగా భావించబడుతుంది. స్వామివారు పొన్న వాహనం పై సర్వాభరణ భూషితుడై మాడవీధుల్లో విహరించగా భక్తులు "గోవిందా నర సింహా.." అంటూ నినాదాలు చేశారు. మహిళలు మంగళహారతులు సమర్పించగా, చిన్నారులు భజనలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే చిన్నారులు స్వామి అమ్మవార్ల సేవకు ముందు నాట్య ప్రదర్శన కోలాటాల సందడితో ఆలయం మరింత శోభను సంతరించుకుంది. ఆలయ వీధులు విద్యుత్ దీపాలతో, పుష్పాలంకరణతో సుందరంగా తీర్చిదిద్ద బడ్డాయి. దేవస్థానం అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ప్రసాదాల పంపిణీ, వైద్యశిబిరాలు, భద్రతా ఏర్పాట్లు సమకూర్చారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి భక్తుల రాకపోకలను సులభతరం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామివారి వేర్వేరు అవతారాల అలంకారాలు, వాహన సేవలు



భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి. శ్రీకృష్ణ అలంకారం - పొన్న వాహన సేవ ప్రత్యేకతతో ఈ ఏడాది ఉత్సవాలకు మరింత ఉత్సాహం నెలకొంది. యాదాద్రి క్షేత్రం నిత్యం హరినామస్మరణతో మారుమోగుతూ భక్తిజనసందోహంతో కళకళలాడుతోంది. స్వామివారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. బ్రహ్మో త్సవాలు మరికొన్ని రోజుల పాటు ఇదే వైభవంతో కొనసాగనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఈవో భవాని శంకర్, డీఈఓ దౌర్భాల భాస్కర్ శర్మ ఏఈఓ రఘు సీతారామచార్యులు నటరాజు ఆలయ ప్రధానార్చకులు కాండూరు వెంకటాచార్యులు శ్రీనివాసచార్యులు సురేంద్రా చార్యులు శ్రీధరాచార్యులు ఆలయ అర్చకులు పేద పండితులు రుత్వికులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సెలవు కూడా పెట్టని వనమాల రామలింగ చారి కి సత్కారం..



**. రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా కొనసాగుతున్న వనమాల రామలింగాచారి ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. 2024 అక్టోబర్ 16వ తేదీన ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరిన రామలింగా చారి రాజపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు నియమితులయ్యారు. ఉపాధ్యాయునిగా విద్యార్థులకు చక్కటి బోధన చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్ష్యసాధన దిశగా అడుగులు వేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న రామలింగ చారి విద్యా బోధన ప్రత్యేకంగా మారింది. దీంతోపాటు ఉద్యోగంలో చేరి 300 రోజులు దాటగా ఇప్పటివరకు ఒక్క సెలవు కూడా వాడుకోకపోవడం మరింత ప్రత్యేకత సంతరించుకుంది. దీంతో ఎంఈఓ చందా రమేష్ వనమాల రామలింగా చారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్యేక కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ తోటి ఉపాధ్యాయ బృందం సమక్షంలో రామలింగ చారిని ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజపేట సర్పంచ్ కోయ మధు, అన్ని పార్టీల నాయకులు యువకులు రామలింగా చారిని అభినందించి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పల్లెపాటి బిక్షపతి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసయ్య బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లూరి వెంకట నరసింహారెడ్డి కల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొడపాక పాపయ్య, వేముల లక్ష్మయ్య ,పల్లెపాటి రేణు కుమార్, పెద్దల రాజు ,గుంటి శివ, వేముల మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## కురుమలు రాజ్యాధికారాన్ని సాధించాలి

**ఆలేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

: కురుమలు ఐక్యతతో ముందుకు సాగి రాజ్యాధికారాన్ని సాధించే దిశగా కృషి చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ అన్నారు ఆలేరు మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కురుమలకు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, గొర్ల కాపరి సంఘం అధ్యక్షులు జల్లి నర్సింలు ఆధ్వర్యంలో ఆదివారం బీరప్ప గుడి ఆవరణంలో సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సహకారంతో కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని అన్నారు. ఐక్యతే బలం అని, సమిష్టి కృషితో అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని అన్నారు. అనంతరం గెలుపొందిన కురుమ సామాజిక వర్గానికి చెందిన



చైర్మన్, కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, బాలరాజు, రవి, సంపత్, శంకర్, సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ పద్ధతిలో పంటలను పండించాలి.

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

రైతులు ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలను పండించాలని సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో భువనగిరి ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాల నుండి వచ్చిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా యూనిట్ 2 విద్యార్థులు గ్రామంలోని ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్ కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ పద్ధతుల్లో చేస్తున్న మునగ ఆకు ఉత్పత్తుల గురించి తెలుసుకోవడం జరిగింది .ఈ యొక్క ప్రాసెసింగ్ సెంటర్ గురించి సమస్త డైరెక్టర్ సుధీర్, అమరేందర్ రెడ్డి, సుమలత ,అరుణ లు వివరిస్తూ సోలార్ డిహైడ్రేషన్డ్ మునుగ, తులసి, అశ్వగంధ ,అల్లం, బొప్పాయి మొదలగు ఇతర ఆకులని ఎండబెట్టి ప్యాకింగ్ చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు



తెలిపారు. ఇందులో రైతలను భాగస్వాములు చేసి వారిని ఆర్గానిక్ పద్ధతుల్లో పంటలను వేయించి వాటికి తిరిగి కొనేలాగా వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు దీని ద్వారా వారికి మంచి ఆదాయం వస్తుందని భూమి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## శివాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు

**సూర్యాపేట, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త):**



చివ్వెంల మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జ్ఞాన లింగేశ్వర భవాని సమేత శివాలయంలో సోమవారం (నేడు) ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వినోద శర్మ తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం అనంతరం వచ్చే తొలి సోమవారం కావడంతో ఈ రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు.గత సోమవారం మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీ భారీగా కనిపించిందని, పరమేశ్వరునికి విశేష అభిషేకాలు, పంచామృత స్నానం, రుద్రాభిషేకాలు, అలంకరణలు నిర్వహించామని తెలిపారు.ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ ప్రాంగణం నిండిపోయిందని ఆయన గుర్తుచేశారు.శివరాత్రి అనంతరం వచ్చే మొదటి సోమవారం కావడంతో భక్తులు స్వయంగా పాల్గొని స్వామివారికి అభిషేకాలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని అర్చకులు తెలిపారు. ఉదయం 06 గంటల నుండి 12 గంటల వరకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ ఆలయంలో శ్రీశ్రీశ్రీ జ్ఞాన లింగేశ్వర స్వామి కుటుంబ సమేతంగా కొలువై ఉన్నారు. భవాని మాత (లింగభైరవి), వినాయకుడు, కుమారస్వామి, కాలభైరవుడు, ధ్యాన ముద్రలో పార్వతీ పరమేశ్వరులు, మానసా దేవి, నవగ్రహాలు భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఒకే ప్రాంగణంలో అనేక దేవతామూర్తులు ఉండటంతో భక్తులు వారం వారం ప్రత్యేకంగా ఇక్కడికి తరలి వస్తుంటారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ స్ఫూర్తితో లంబాడీలు ఐక్యంగా ఉండాలి

**తిరుమలగిరి ఫిబ్రవరి 202 ప్రభాతవార్త.**

గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో లంబాడీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, కార్యదర్శి ధరావత్ వీరన్న నాయక్ లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మొండిచింత తండ గ్రామ పంచాయతీలో సర్పంచ్ లావుడ్యా శ్రీలతబాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలకులు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థాయికి చేరుకున్న తరువాత జాతి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంజారలకు అందాల్సిన ప్రతీ సంక్షేమ పథకాన్ని అర్హులకు అందేలా చూడాలని కోరారు. నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన ప్రతీ తండాలను పాలకులు రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి అధిక నిధులు కేటాయించి తండాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అంతకు ముందు లంబాడీల



వేషాదారణలో మహిళలు చేసిన నృత్యాలు, కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఎఐబిఎస్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు లావుడ్యా బాలాజీ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాటోత్ శిరీష శీను మాజీ సర్పంచ్ లావుడియా మోహన్ బాబు, ఎఐ బిఎస్ఎస్ జిల్లా నాయకులు గుగులోతు వెంకన్న నాయక్, గుగులోతు వీరన్న నాయక్, బానోతు నాగు నాయక్, దాచేపల్లి వెంకన్న, బెట్టం రాజు, ధరావ చిరంజీవి, ధరావత్ కండియా, లావుడియా రఘు, లావుడియా వినోద, భూక్య సజ్జన్, భానోత్ విజయ, పూజారి జాటోత్ దాసురు, ధరావత్ గుండియ, లావుడియ వెంకన్న, మహేష్ బాబు, గోపి, కమల, కృష్ణ, రంజి, బాల్య, శీను, టీకం, యాకు, ధరావత్ సింగ్యా, బిఖ్య, రవి, డీజే వెంకన్న, పులిసింగ్, భూక్య హచ్య, శంకర్, బాలాజీ, రామోజీ, ధరావత్ శంకర్, దేవా, బానోతు సోములు, జాటోత్ సోములు, ధరావత్ దేవు నాయక్, బుచ్చ భద్రు మరియు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవం

**మోతె ఫిబ్రవరి 22 ప్రభాత వార్త.**

.మండల పరిధిలోని సిరికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం వార్షిక కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.కల్యాణ కార్యక్రమంలో విష్వక్సేన పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం, కల్యాణ ప్రవర, జీలకర్ర బెల్లం, మంగళసూత్ర ధారణ, మాలమార్పిడి తదితర క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అర్చకులు నరసింహాచార్య స్వామి వారి సహకారంతో హైదరాబాద్‌కు చెందిన పాంచరాత్ర పండితుల ఆధ్వర్యంలో జరిగాయి.దేవాలయ చైర్మన్ దామిడి గోపాల్ రెడ్డిరేణుకా



దంపతులు, అశోక్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, దామిడి రమేష్ రెడ్డి, సతీష్ బాబు, నూకల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ బొర్రా వెంకట్, ఉపసర్పంచ్ రావుల రాజు, వార్డు సభ్యులు వినోద్ తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారి కల్యాణాన్ని భక్తి భావంతో వీక్షి ంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో 2012 13 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్లో గల ఎం జెడ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.13 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు.నాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.తమ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఎంతో



మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు సిద్ధార్థ హైస్కూల్ పునాది వేసిందన్నారు.అనంతరం విద్యార్థులు ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు.నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తాము వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మద్రు హనుమంతరావు, నాటి ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, సైదులు, రమేష్, సుజాత, కాంతారావు, లింగయ్య, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెంలో వైభవంగా బొడ్రాయి ఉత్సవం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 22 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెంలో గురువారం ఘనంగా నిర్వహించిన బొడ్రాయి ఉత్సవంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని దేవస్థానాన్ని కోలాహలంగా మార్చారు.బొడ్రాయి ఉత్సవానికి బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య హాజరై భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. అనంతరం దేవస్థాన అర్చకులు వేదమంత్రములతో ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలు అందించారు.కడియం రామచంద్రయ్య



మాట్లాడుతూ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు గ్రామాల ఐక్యతకు బలం అందిస్తాయని తెలిపారు. స్థానిక ప్రజలు, యువకులు కలిసి చేసిన ఏర్పాట్లు ఉత్సవ విజయానికి కారణమని అభినందించారు.ఉత్సవంలో గ్రామ పెద్దలు, నాయకులు, అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## హైమాస్ట్ లైటింగ్ ఏర్పాటు

**నూతనకల్.. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



...మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై చౌరస్తాలో హైమాస్ట్ లైటింగ్ ను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి వార్డు సభ్యులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామస్తులు కాపా రవికుమార్ బద్దం శ్రీనివాస్ రెడ్డి కారోబార్ నకిరేకంటి శంభయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మైదం జానయ్య బాబు మధు వెంకటేష్ తదితరులున్నారు.

## అర్వపల్లిలో సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త):**



అర్వపల్లి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆలయం వ్యవస్థాపకుడు కడియం రామచంద్రయ్య కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సాయిబాబా దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు, అర్చకులు పవన్, గిరి సాయిరాం తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నిర్ములనే లక్ష్యం

**.సూర్యాపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



ప్రజల ప్రాణ భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని సోమవారం నుండి జిల్లాలో వారం రోజుల పాటు రెండవ దశ అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు. రోడ్డుప్రమాదాలను,నిర్మూలించడం, ప్రతిఒక్కరూ సురక్షి తంగా గమ్యం చేరడం, ట్రాఫి క్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈమేరకు సిబ్బందికి ఆదేశాలు, ప్రణాళిక జారీ చేయడం జరిగినది అన్నారు.దీనిలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత ప్రచారం చేస్తాము, ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ప్రకటనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రతి రోజు ఒక కార్యక్రమం నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, డ్రైవర్ 22 లను చైతన్య కలిగిస్తం అన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షి తంగా ప్రయాణించాలి,సురక్షి తంగా వెళ్లి సురక్షి తంగా చేరడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియ జేశారు.

# చౌటుప్పల్ వార్త



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తాం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవా**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం 3వ వార్డులో కౌన్సిలర్ గా విజయం సాధించిన పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన బద్రి గాలయ్య లు ఆదివారం లింగోజిగూడెం, లక్కారంలోని వార్డు కార్యాలయాల్లో పదవి బాధ్యతలు చేపట్టారు. కౌన్సిలర్ లావణ్య సురేందర్ రెడ్డిని అభినందిస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు, సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలకు అందుబాటులో ఉండి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో



వార్డులో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి, మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, వార్డు ఎన్నికల ఇన్చార్జి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు బి.ఎన్.రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ లు గుండు మల్లయ్య గౌడ్, నరసింహ, 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ గౌడ్ , 19వ వార్డు కౌన్సిలర్ ఎండి హన్ను, నాయకులు బత్తుల విప్లవ్ కుమార్, సాయిలు, తొర్పునూరి శ్రీకాంత్, పర్నె శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కందాల రంగారెడ్డి 41వ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవా**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో సిపిఐఎం పార్టీని బలోపేతం చేస్తూ ప్రాణ త్యాగం చేసిన కందాల రంగారెడ్డి 41 వ వర్ధంతి వేడుకలను ఆదివారం చౌటుప్పల్, తూర్పుగూడెం, పంతంగి, రెడ్డిబావి గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన స్మారక స్తూపాల వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ గత 41 సంవత్సరాల క్రితం ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాల రంగారెడ్డి ని కాంగ్రెస్ గుండాలు హతమార్చారని, ఎక్కడ కూడా పార్టీ శ్రేణులు బెదరకుండా రంగారెడ్డి వారసత్వంతో నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడారన్నారు, ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం మొక్కవని దీక్షతో ఈ మండలంలో సిపిఎం పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. నేటి కార్పొరేట్ రాజకీయాలలో పుట్టకో పార్టీ మారే కాలంలో ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా నిలబడేది కమ్యూనిస్టులే అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా 6 గారంటీలను అమలు



చేయాలన్నారు. వచ్చే వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, ఎండి పాషా, రాగిరు కిష్టయ్య, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, నాయకులు చీరిక సంజీవరెడ్డి, చింతల సుదర్శన్, తడక మోహన్, బోయ యాదయ్య, అంతటి అశోక్, కొండే శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మున్సిపల్ ఫోర్ లీడర్ గోపనబోని లక్ష్మణ్, మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కందాల రవీందర్ రెడ్డి, ఆకుల ధర్మయ్య, చీరిక అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షునిగా జక్కుల అంజయ్య

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



మోత్కూరు మండలం పాలడుగు గ్రామ యాదవ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల యాదయ్య ఉపాధ్యక్షుడిగా గొల్ల నరేందర్ కొసన మచ చగిరి, కోశాధికారిగా జక్కుల శ్రీశైలం సహాయ కార్యదర్శిగా ముక్కామల నరసింహ, గూదే మధుసూదన్, సలహాదారులుగా ముక్కామల మచ్చ గిరి ముప్పిడి మల్లేశం ముక్కామల గంగమలు ఎన్నుకున్నారు.

## ఘనంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



:బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను టైగర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ డైరెక్టర్ గుంటిమిది భాగ్యమ్మ దయాకర్, టైగర్ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ పంజాల సదానంద గౌడ్, ట్రస్ట్ సభ్యులు సామ మల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులు మారం రవీందర్ రెడ్డి, కారింగుల రాకేష్ గౌడ్, ఆవుల రాజారామ్, ఎర్రబోతు నరసింహారావు, చంద్రగిరి నాగులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణ పనులు ప్రారంభం

**బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



మండలంలోని రాయరావుపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మాణం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు పాండాల వేదన శ్రీహరి, బొర్ర సత్య లక్ష్మి ్మ వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, గ్రామ పెద్దలు యర్కల ఎల్లయ్య గౌడ్, బొర్ర గండయ్య, బండ అశోక్, బండ యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల సత్యనారాయణ, రంగోల వంశీ, రంగోల సతీష్ కుమార్, గంగాధరి కృష్ణ, బండ శ్రీశైలం, పసుపుల లక్ష్మణ్, బండారి యాదగిరి, ఎర్రంబెల్లి జంగయ్య, రొంపి నరసింహ్మా, రొంపి పోచయ్య, రొంపి రాములు, రొంపి చిత్తారి, ముసిరిగాని రాములు, బండారి కుమార్, బండారి కృష్ణ, కర్నూలు కుమార్, రాపోల సామి, రొంపి చిన్న పోచయ్య, ముసిరిగాని నర్సింగ్, బండారి భూపాల్, రొంపి మహేష్, ముసిరి గాని రాజు, భువనల్ల శివలింగేశ్వర్, బండారి బాబు, రొంపి శ్రీకాంత్, బండారు లోకేష్, రాపోల వివేక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని న్యూ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తండా శ్రీశైలం గౌడ్, మక్తాల నరసింహ గౌడ్, విగ్నేష్, అనందాస్ బాలకృష్ణ, తండ జ్ఞాని,తండ జయప్రకాశ్, బోడిగె శివ గౌడ్, కాసుల శివ గౌడ్,బోడిగె వంశీ, కాసుల సాయి, బోగ నవభారత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇంద్రియాల ముగ్రివానికుంట తండా లో శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు సర్పంచ్ దిరావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ధరావత్ రవి, బర్మావత్ నందా, గూగులోత్ పాపారాయుడు, ధీరవత్ బిమ్లా, గూగులోతు చందర్, లక్ష్మణ్, బిక్న, రాందాస్, రవి, శంకర్, రాజు, మహేందర్, భూపాల్, అర్జున్ ,కార్తీక్, వీరన్న, శ్రీధర్, గణేష్ ,మంగ్లీ, వెంకటేష్ ,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల వెంకటేశ్వర్లు రెడ్డి జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సీత శ్రవణ్,నోముల ఉపేందర్ రెడ్డి, గోదాసు అనిల్ ముదిరాజ్, రావుల యాదగిరి, మైసగొని శ్రీకాంత్, పగిడిమర్రి రాజశేఖర్, బలం రామకృష్ణ, కొయ్యడ కిరణ్, గోదాస్ రాము, నారి బన్నీ,గోదాస్ ప్రవీణ్, ఏనుగు బంటి, నోముల అవినాష్, కార్తీక్, లక్కీ, వంశి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మఠంపల్లి. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన మఠంపల్లి లోని వివి హైస్కూల్లో 1985 86 లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మండలంలోని బక్క మంతుల గూడెం మామిడి తోటలో ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులంతా కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు కిష్టపాటి వెంకట రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, బచ్చలకూరి సామెల్, పొదిల రాజు, రావిరాల జ్యానెస్, కామిశెట్టి రవికుమార్, పశ్య సుధాకర్ రెడ్డి, పశ్య జగన్ మోహన్ రెడ్డి, నంద్యాల అప్పిరెడ్డి, రామకృష్ణారెడ్డి, బోనాల లక్ష్మీ నారాయణ, మీరాసాహెబ్, అంజయ్య, రామకృష్ణారెడ్డి, ముప్పారపు వెంకటేశ్వర్లు, నగేష్, శంభయ్య, బేత కోటమ్మ ప్రతాప్ రెడ్డి, గొలమారి ఇన్నాశమ్మ, గోపు విజయ మేరీ, టెక్లా రాణి, సోములమ్మ, వాణిశ్రీ, మంగమ్మ, చంద్రకళ, బోయపాటి ఫాతిమా, గోపు మేరీ, అల్లం సుజాన, థెరిస్సా, ఆర్ విజయ, రమణ, పద్మ, జానకమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

మేళ్లచెరువు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాల లో ఆదివారం కోదాడ స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిభిరం ను సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు ఈ శిభిరం లో సుమారు 200మందికి ఉచితంగా వైద్య సేవలు మందులను అందచేశారు సుమారు 80 మందికి కంటి ఆపరేషన్ లను ఉచితంగా చేయిస్తా మన్నారు. ఈ శిభిరంలో ట్రస్టు అధ్యక్షులు నీలా సత్యనారాయణ, చారు గుండ్ల రాజశేఖర్, హనుమంతరావు, రమణ కుమార్, నరేందర్ తో పాటు కంటి వైద్యులు ట్రస్ట్ బాద్యులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రజక కుటుంబంపై దాడి చేసి 2 నెలల చిన్నారిని బలి తీసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లాలో కుమ్మెర మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో రజక కుటుంబం దాడి చేసి చిన్నారిని బలిగొన్న వ్యక్తులపై చర్య తీసుకోని కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఆదివారం హుజూర్ నగర్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన రజక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజక కుటుంబం పై దాడి చేసిన ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంధ్యాల శ్రీనివాసరెడ్డి, తుకారం రెడ్డి, సతీష్ రెడ్డి, కన్నిరెడ్డి లపై వెంటనే కేసు నమోదు చేసి శిక్షించాలని అన్నారు. చిలికేశ్వ రం చంద్రకళ రజక కుటుంబం శ్రీమల్లికార్జున స్వామి దర్శనం చేసుకోవడానికి వెళ్లగా బాధితు లనే బెదిరించి దాడి చేసారని అలాంటి వారిని తక్షణమే శిక్షిం చి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున నిరసనలు చేప డతామని అన్నారు. ఈ సమావే శం లో రజక సంఘం నాయకు లు దుగ్గి వర్మ రేపాకుల కోట య్య గూడెపు నవీన్ ఉల్లెందుల వెంకటేశ్వర్లు, వడ్లానపు సత్యనా రాయణ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన

మఠంపల్లి. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో వేంచేసి యున్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం పునఃనిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన సందర్భంగా కళాపకర్షణ క్రతువు ఆదివారం గ్రామ ప్రజల సమక్షంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరగిరినాధుని అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ఈ దైవిక కార్యక్రమం జరిగింది. ఉదయం 10:26 గంటలకు దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తానికే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఆలయ ప్రధాన గోపుర శిఖర కలశాన్ని విధివిధానాలతో తొలగించి, మట్టి కుండలో ఆవాహనం చేసి గర్భగుడిలో ప్రతిష్ఠించారు. ఆగమ ధర్మశాస్త్ర నియమాలను అనుసరించి కళాపకర్షణ క్రతువును శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పురోహితులు శాండిల్య, అర్చకులు అరవింద్, కనకదుర్గమ్మ ఆలయ పూజారి సూర్యనారాయణ మూర్తి వేద మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ యజ్ఞ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి భక్తులు పునః నిర్మాణం కోసం ఇటుకలు అందించి పనులు ప్రారంభం చేశారు. ఈ పనుల సుమారు కోటి రూపాయల అంచనా తో పునః నిర్మాణ పనులు జరుగుతున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్, గౌడ కౌన్సిలర్లకు సన్మానం...

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త :

జై గౌడ సంఘం ఆధ్వర్యం లో హుజూర్ నగర్ పట్టణంలోని కంఠమహేశ్వర స్వామి, సురమాంబ మాత దేవాలయం లో ఆదివారం ఇటీవల ఎన్నికైన హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో పాటు గౌడ కౌన్సిలర్లను జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావుగౌడ్ అధ్యక్షతన సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటంతో రూపొందించిన మెమొంటో పూలమాలల తో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో కౌన్సిలర్ లు వల్లపుదాసు కృష్ణ గౌడ్, చేన్నగాని సైదులు గౌడ్, బెల్లంకొండ లలిత శ్రీనివాస్ గౌడ్, ఎరగాని సుష్మా మురళి గౌడ్ లు ఉండగా ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీ పీ నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ చిరంజీవి గౌడ్ పెద్ద గౌడ్, ఎక్స్ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, కీతవారి గూడెం సర్పంచ్ రామనాదం గౌడ్, నర్సింగ్ డాక్టర్ రంజిత్ గౌడ్, తుమ్మల సైదులు గౌడ్, కొప్పు రామకృష్ణ గౌడ్,



పురుషో త్తం గౌడ్, కుక్కడపు సైదులు గౌడ్, సోమగాని భాస్కర్ గౌడ్ , ఐల లక్ష్మణ్ గౌడ్, తండు రమేష్ గౌడ్ ,సుబ్బు గౌడ్, చికూరి రామ య్య గౌడ్, కోటయ్య గౌడ్, బెల్లం కొండ గురవయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, జని గల శ్రీనివాస్ గౌడ్, పుట్ట గోవింద గౌడ్ ,పుట్ట వెంకన్న గౌడ్, కుక్క డపు రామకృష్ణ గౌడ్, బెల్లంకొండ సైదులు గౌడ్, నర్సింగ్ సతీష్ గౌడ్, కేశ గాని వీరయ్య గౌడ్, కారింగుల కాశీ గౌడ్, తదితరు లు పాల్గొన్నా రు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

గరిడేపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల కు పెన్షన్ అంది విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో మండల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవన సముదాయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న విధంగానే పాత విధానాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పెన్షన్లు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెన్షన్లు మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని, పదవీ విరమణ పొందిన వారంటే వయసులో పెద్దవారిగా గుర్తించాలని పెన్షన్ కోసం ఈ వయసులో తిరిగే పరిస్థితి లేక కొందరు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితిని పాలకులు అర్థం చేసుకొని ఉద్యోగుల సంఘంతో చర్చలు జరిపి ఆమోదయోగ్యమైన అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకొని ప్రభుత్వం వెంటనే



అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల కోసం భవనాన్ని నిర్మించడం పట్ల మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘాన్ని ఆయన అభినందించారు. మండల రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుందరి నాగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక నిపుణులు డాక్టర్ అందే సత్యం రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు రావెల్ల సీతా రామయ్య, ఎం వెంకటమ్మ, చంద్రయ్య, జిల్లా సంఘం అధ్యక్షులు బోట్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కోటయ్య, నాగేశ్వరరావు, కరీం, అప్పారావు, పుల్లయ్య, సంతోష్ మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామాలయానికి లక్ష విరాళం

**నేరేడుచర్లఫిబ్రవరి 22 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు రూ. 1 లక్ష విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శానం సుభద్రరామయ్య, లక్ష్మయ్య, నరేశ్, భద్రయ్య, నర్సయ్య, సంపత్, వెంకటయ్య, కిరణ్, సంధీప్ తదితరులు ఉన్నారు.



# క్రీడలతో మానసిక శారీరిక దృఢత్వం కలుగుతుంది

### విద్యార్థులకు తైక్వాండో బెల్టుల అందజేత

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 22** క్రీడలతో మాణిక్య మానసిక శారీరక దృఢత్వం కలుగుతుందని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా పట్టు సాధించాలని నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ విమల అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా నార్కట్ పల్లి లో ఉన్న పివిఆర్ చేతన ఉన్నత పాఠశాలలో నల్లగొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆదివారం రోజున బెల్టుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ దగ్గుపాటి విమల హాజరయ్యారు. తైక్వాండో పోటీలకు ఎగ్జామినర్ గా పట్టేడి సుధాకర్ విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిభ ఆధారంగా మొత్తం వివిధ రకాల స్థాయిలో 65 బెల్టులను విద్యార్థులకు అందజేశారు. రెడ్ వన్ 2 , రెడ్ 2, బ్లూ వన్ 4, బ్లూ 5 , గ్రీన్ వన్ 8, గ్రీన్ 5, ఎల్లో వన్ 11, ఎల్లో 28 బెల్ట్ లను వారి ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు అందజేశారు. ఈ బెల్టులు సాధించిన విద్యార్థులలో మండలాల వారీగా నార్కట్ పల్లి మండలానికి చెందిన 28, చిట్యాల మండలానికి చెందిన 28, రామన్నపేట మండలానికి చెందిన 9 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో తైక్వాండో ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ కోటాలో రెండు శాతం ఉద్యోగాలలో ఈ క్రీడకు అవకాశం ఉంటుందని తెలియ జేశారు. అంతేకాకుండా శారీరక మానసిక దృఢత్వం కలుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేతన స్కూల్ ప్రిన్సిపల్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి జవహర్ లాల్, తైక్వాండో శిక్షకులు గోలి రమేష్, పంతంగి శ్రీకాంత్, పట్టేడ ఫణీంద్ర కుమార్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

**నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాత వార్త**



నేరేడుచర్ల మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డిలను ఆదివారం బంజారా ఎంప్లాయిస్ స్థానిక గిరిజన సహోదరులు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కౌశల్య మంగ్యా నాయక్ ఉపాధ్యాయ లు నాగేశ్వరరావు,దీప్లా, బాలు, జైత్రం, గోపి, తదితరులు పాల్గొన్నారు

# 28ఏళ్లకు కలిసి.... బాల్య మధురస్మృతులు గుర్తు చేసుకొని

### 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఇరవై ఎనిమిదేళ్ల క్రితం ఒకే తరగతిలో కలిసిమెలిసి చదువుకున్న స్నేహితులు మళ్లీ ఒకే వేదికపై కలుసుకుని బాల్యస్మృతులను నెమరేసుకున్నారు. చిట్యాల మండలం గుండ్రాం పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండ్రాంపల్లిలో 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దిన గురువులు శంకరయ్య, అంజయ్య, వెంకటముత్యాలు, రమాదేవిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. మృతి చెందిన స్నేహితులు, గురువులను స్మరించు కుంటూ నివాళులు అర్పించారు. దూర ప్రాంతాల్లో స్థిరపడ్డవారు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు తమ అనుభవాలను పంచు కుంటూ గురువులతో ముచ్చటించారు. విద్యార్థి దశలో గడిపిన తరగతి గదులు, ఆటపాటలు, గురువుల మందలింపులు, ప్రోత్సాహాలు గుర్తుచేసుకుంటూ సందడిగా గడిపారు. 28 ఏళ్ల తర్వాత ఇలా కలుసుకోవడం జీవితంలో మరపురాని క్షణం అని పలువురు భావోద్వేగానికి లోనయ్యారు. తమ పూర్వ విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూసి గురువులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి కక్కిరేణి భిక్షం కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే పాఠశాల అభివృద్ధి పనుల కోసం రూ.15 వేల నగదు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొడిగె అంజయ్య, చెరుకు మధుసూధన్, పైళ్ల రవి, గోపగోని లింగస్వామి, అంతటి అశోక్, చిట్టిపోలు రాజశేఖర్, మిద్దెల రామ్మోహన్, నమ్ముల రవి, బొల్లోజు ధనుంజయ, గోపగోని శ్రీనివాస్, పంతంగి మధనాచారి, కంకల నర్సింహ, బండ శేఖర్, ఆకుల వసంత, బొడిగె పద్మ, శోభ, అశోక్ రామ్, ప్రసన్న, వెంకట్ రెడ్డి, మధుసూదన్, సైదులు, విజయ్ కుమార్, కిరణ్, శ్రీధర్, ప్రదీప్, మజ్జు, ఉస్మాన్, ఫాతీమా, గణేష్, రమేష్, లింగస్వామి, లక్ష్మీదేవమ్మ, జయసుధ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి బలరామ్



**కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త,**

మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామానికి చెందిన నిమ్మన గోటి సైదులు లింగమ్మల కుమార్తె వివాహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సంఘాల పటిష్టతతో సమస్యల పరిష్కారం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22. ప్రభాతవార్త:.**

సమాజంలో ఎదురవుతున్న




సామాజిక అసమానతలు తొలగించుకునేందుకు కుల సంఘాల పటిష్టతతో సమస్యలు పరిష్కారం అవుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. ఆదివారం స్థానిక బీసీ భవన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి ( శాలివాహన) సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో వారి కులవృత్తులను నిర్వహించుకుంటే గౌరవప్రదంగా, సంప్రదాయపద్ధంగా సంస్కృతులు కాపాడుకుంటున్న కుల వృత్తుల వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. సంఘం తోనే సమిష్టిగా పని చేసి సమస్యల పరిష్కారం కొరకు సంఘ సభ్యులు పని చేయాలన్నారు. ఆధునిక సమాజంలో కులవృత్తుల ప్రాధాన్యత భావితరాలకు తెలియజేయడంతో పాటు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలన్నారు. అంతకుముందు మట్టితో కుండలను తయారుచేసి సంగం నూతన క్యాలెండర్(2026) ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, నియోజకవర్గ ఇన్చార్జి జమ్మి చెట్టు వేణుగోపాల్, జిల్లా కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు, కామిశెట్టి శ్రీనివాస్, కంచర్ల సైదయ్య, కామిశెట్టి రామకృష్ణ,ఎం భాస్కర్, నరసింహ, సైదులు,బాలకృష్ణ పుల్లారావు, తదితరులు సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుండ్రాంపల్లిలో జాతీయ రహదారిపై చీకట్లు వెంటనే తొలగించాలి

### బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం చిట్యాల మండల అధ్యక్షుడు ఎండి వాజిద్

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

:చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ పరిధిలోని జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు, రహదారిపై ఉన్న వీధి దీపాలు గత 13 రోజులుగా వెలగకపోవడం పట్ల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం చిట్యాల మండల అధ్యక్షుడు ఎండి వాజిద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాత్రివేళ సర్వీస్ రోడ్డులో పూర్తిగా చీకట్లు కమ్ముకోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు. అండర్‌పాస్ బ్రిడ్జిలో కూడా రెండు నెలలుగా లైట్లు





పనిచేయకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ సమస్యపై పలుమార్లు జాతీయ రహదారి అధికారులను సంప్రదించినా స్పందన లభించలేదని విమర్శించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే సర్వీస్ రోడ్డులో, అండర్‌పాస్‌లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.